# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ గురువారం, 11 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 44 పేజీలు 08 వెల : 6/-


### గ్యాంగ్‌స్టర్ నయీం బినామీల ఆస్తుల

## క్రయవిక్రయాలపై నిషేధం



- గ్యాంగ్ స్టార్ నయీం కుటుంబ సభ్యులు, అతని అనుచరులపై రాష్ట్రవ్యాప్తంగా నడుస్తున్న క్రిమినల్ కేసులు
- హైకోర్టు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన 357 కేసులలో ఉన్న భూములు, ఇళ్ల స్థలాలు, భవనాలపై విక్రయాలను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ
- నయీం కుటుంబ సభ్యులు, అనుచరులపై ఇప్పటికే ఎల్బీనగర్ ఈడి ప్రత్యేక కోర్ట్ నాన్ బెలబుల్ వారెంట్లు జారీ


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
Registration and Stamps Department – Notification under Section 22-A(1)(e) of Registration Act, 1908 Prohibiting Registration of the (327) properties illegally acquired by Nayeemuddin @ Nayeem and his Associates - Orders - Issued.
REVENUE (REGISTRATION.I) DEPARTMENT
G.O.Ms.No.89 Dated:08-08-2025

**టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి**

ఒకనాటి మావోయిస్టు నయీం, మాఫియా డాన్‌గా అవతారమెత్తి, 6 రాష్ట్రాలలో తన నేరసామ్రాజ్యాన్ని నెలకొల్పుకుని 2016 లో తెలంగాణ రాష్ట్ర పోలీసుల చేతుల్లో అతను హతమయ్యాడు. కానీ అతని జీవితకాలంలో నెలకొల్పుకున్న నేర సామ్రాజ్యం అతని సహచరులతో హత్యలను చేయించడం, భూ ఆక్రమణలకు పాల్పడడం, కిరాతక చర్యల ద్వారా ఆక్రమించుకున్న వేలాది ఎకరాల విలువైన భూములు, స్థలాలు, ప్లాట్లు, భవనాలు అతని జీవిత కాలంలోనే తనతోపాటు, అతని కుటుంబ సభ్యులు బినామీలు, బినామీ సహచరులపై రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లా, రంగారెడ్డి, నల్లగొండ, ఖమ్మం, కరీంనగర్, సిద్దిపేట, మెదక్, జగిత్యాల, మహబూబ్ నగర్, మేడ్చల్ మల్కాజ్ గిరి, పెద్దపల్లి జిల్లాలలోని సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల ను చేయించుకుని కోట్లాది రూపాయల విలువ చేసే ఆస్తులను కూడగట్టుకున్న విషయం తెలిసిందే.. అతని అకాల మరణానంతరం అతను, అతని కుటుంబ సభ్యులు, సహచరులు, బినామీలు, ఇతర అసోసియేట్లపై కలిగి ఉన్న ఆస్తులపై రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ హైకోర్టు 2012, 2015లో వేసిన కేసుల అనుగుణంగా వివరించిన తీర్పులకు తెలంగాణ ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని గ్యాంగ్ స్టార్ నయీం కూడగట్టుకున్న అన్ని రకాల ఆస్తులపై క్రయవిక్రయాలను నిషేధిస్తూ జీవో ఎంఎస్ నెంబర్.89 (రెవిన్యూ రిజిస్ట్రేషన్ 1 ) డిపార్ట్‌మెంట్ తేదీ 08-08-2025న జారీ చేసింది. అంతేగాక ఈ ఉత్తర్వులలో పేర్కొన్న అన్ని రకాల ఆస్తులను రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు అండర్ సెక్షన్ 22(1)(ఇ) స్టాంప్స్, రిజిస్ట్రేషన్ యాక్ట్ 1908 అనుగుణంగా ప్రోహిబి టెడ్ ప్రాపర్టీ రిజిస్టర్ లలో సత్వరమే నమోదు చేయాలంటూ జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అంతేగాక వివిధ న్యాయస్థానాలలో నమోదైన క్రిమినల్ కేసులలో పేర్కొనబడిన 357 కేసుల వివరాలను జీవో ద్వారా అందజేయడం జరిగిందని ప్రభుత్వం తెలిపింది. గ్యాంగ్ స్టార్ నయీం మరణానంతరం ప్రభుత్వం తెలంగాణ హైకోర్టులో డబ్ల్యు ఏ నెంబర్ 232/2012,352/2013,343/2015లో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర హైకోర్టు కు అక్రమ కేసులలో ఉన్న కోట్లాది రూపాయలు విలువచేసే భూముల వివరాలను స్టాంప్ సెట్ రిజిస్ట్రేషన్

మిగతా 5లో..



## గాంధీ సరోవర్‌కు రక్షణ భూములు బదలాయించండి

### రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి

**న్యూఢిల్లీ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడిక్కడ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మూసీ, ఈసా నదుల సంగమ స్థలిలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపట్టనున్నట్టు వివరించారు. ఈ రెండు నదుల సంగమ స్థలిలో గాంధీసర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం చేపడతామని, ఇందుకు అక్కడ ఉన్న 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టులో గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం, చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ల్యాండ్ స్కేప్, ఘాట్లు, శాంతి విగ్రహం మ్యూజియం నిర్మిస్తామని వివరించారు. సమావేశం లో ఎంపీలు పోరిక బలరాం నాయక్, కడియం కావ్య, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇ.వి.నరసింహారెడ్డి, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయకర్త గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. అణచివేత.. దమనకాండపై పోరాడిన ధిక్కార పతాక చిట్యాల ఐలమ్మ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి సీఎం రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80ఏండ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు ఐలమ్మ అని అన్నారు. సమ్మక్క.. సారక్క చిట్యాల ఐలమ్మల స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని గుర్తు చేశారు.

## ఇండ్లు కూల్చడమేనా?

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే, తమ ఇండ్లను కూలగొట్టేందుకు ప్రభుత్వానికి లైసెన్స్ ఇచ్చినట్టేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమేనా ప్రశ్నించారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి కాంగ్రెస్ నేతలు కోట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు. ఉప ఎన్నికలలో కా రు గుర్తుకు ఓటేసి కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డి అ హంకారాన్ని బొందపెట్టాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు.తెలంగాణ భవన్‌లో బుధవారం జరిగిన జూబ్లీహిల్స్ ని యోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ ప్ర సంగించారు. తమకు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు ఆపేస్తామంటూ ప్రజలను కాంగ్రెస్ బెదిరిస్తోందని ఆరోపించారు. హైడ్రా పేరుతో బిల్డర్ల దగ్గర దోచుకున్న అవినీతి సొమ్మును ఉప ఎన్నికలో పంచి గెలవడానికి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ప్రజలకు ఒక్క మంచి పని కూడా చేయని రేవంత్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎలాగైనా గెలిచేందుకు అడ్డదారులు తొక్కుతున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, తమ అసమర్థతను అప్పులపై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్న కాంగ్రెస్‌ను ప్రజలు తీవ్రంగా ద్వేషిస్తున్నారన్నారు. గణేష్ నిమజ్జనానికి వెళ్లిన సీఎం రేవంత్ ను ప్రజలు ఏ మాత్రం పట్టించుకోలేదని, ప్రభుత్వంతో ప్రజలు డిస్‌కనెక్ట్ అయ్యారనడానికి అదే నిదర్శనమన్నారు. కాంగ్రెస్‌లో చేరలేదన్న అక్కసుతో బీఆర్ఎస్ కార్యకర్త సర్దార్ ఇంటిని కూల్చివేస్తే ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా తన ఇల్లు కూలగొడుతుందన్న భయంతో కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ప్రాణాలు తీసుకుందని గుర్తుచేశారు. డబ్బున్న పెద్దల జోలికి హైడ్రా పోదన్న కేటీఆర్, దుర్గం చెరువులో అక్రమంగా ఇల్లు కట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటిని కూల్చే దమ్ముందా అని ప్రశ్నించారు. ప్రధాని మోడీని పెద్దన్నలా భావించి ఆయన మార్గదర్శనంలో రేవంత్ రెడ్డి నడుస్తోన్న విషయాన్ని మైనార్టీలు ఇప్పటికైనా గుర్తించాలని కేటీఆర్ అన్నారు. రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించే బీజేపీ, మోడీ, సీబీఐ లాంటి అంశాల్లో కాంగ్రెస్ భావజాలానికి వ్యతిరేకంగా రేవంత్ పనిచేస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ కు ఓటేస్తే నరేంద్ర మోడీకి, బీజేపీకి వేసినట్టే అన్నారు. గడిచిన పదేళ్లలో మైనార్టీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని కేటీఆర్ విమర్శించారు. చరిత్రలో తొలిసారి మైనార్టీ మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేసిందన్నారు. ఎమ్మెల్సీ ఇస్తామని మోసం చేయడంతో పాటు షాదీ ముబారక్, మైనార్టీ గురుకుల పాఠశాలలు వంటి సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసిందని చెప్పారు. ఇప్పటివరకు ఒక్క మైనార్టీ విద్యార్థికి కూడా స్కాలర్‌షిప్ అందించలేదన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పెన్షన్లు పెంచలేదని, రైతుబంధు ఎగ్గొట్టారని, ఆడబిడ్డలకు నెలనెలా రూ.2500 ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అడ్డగోలు అబద్దపు హామీల ప్రభావానికి గురై మోసపోయిన ప్రజలు ఇవాళ కాంగ్రెస్ ను తీవ్రంగా ద్వేషిస్తున్నారని అన్నారు. తమ అసమర్థతకు రాష్ట్ర ప్రభుత్వం అప్పులను కారణంగా చూపించి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మాగంటి గోపీనాథ్ హఠాత్తుగా దూరమవుతారని ఊహించలేదని చెప్పారు.ఎవరూ కోరుకోని ఉప ఎన్నిక ఇదన్నారు. తన ఇబ్బందులను గోపినాథ్ ఎన్నడూ తమతో పంచుకోలేదన్నారు. రాజకీయ నాయకుల జీవితాలు బయటికి కనిపించేలా ఉండవన్న సంగతి గోపీనాథ్ కుటుంబాన్ని చూస్తే అర్థం అవుతుందన్నారు. జూబ్లీహిల్స్‌లో ఏ ఒక్కరికి కష్టమొచ్చినా ఆదుకుని, ప్రజల కోసం ఎన్నో మంచి పనులు చేసిన గోపినాథ్ కుటుంబానికి జూబ్లీహిల్స్ ప్రజలు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని పీజేఆర్ కుమారుడు, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారన్న కేటీఆర్, నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ పరిస్థితి మెరుగ్గా ఉందని పలు సర్వేలు చెబుతున్నాయన్నారు. కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పనిచేసి బంపర్ మెజార్టీకి కృషి చేయాలన్నారు. గత ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలోని అన్ని సీట్లను గెలిపించి ప్రజలు బీఆర్ఎస్ కు అండగా నిలిచారన్న కేటీఆర్, అదే స్ఫూర్తితో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను గెలిపించుకుని, హైదరాబాద్ గులాబీ అడ్డా అన్న సందేశాన్ని దేశానికి ఇవ్వాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.ఈ నెల 14వ తేదీలోపు ప్రతి ఇంటికి వెళ్లి, గోపినాథ్ చేసిన పనులు, సేవలను ఓటర్లకు గుర్తుచేయాలన్నారు. బీఆర్ఎస్ అభిమానులు, సానుభూతిపరుల ఓట్లు గల్లంతైతే వెంటనే నమోదు చేయించాలని సూచించారు. యుద్ధంలా పోరాడితేనే విజయం సాధ్యమవుతుందని కార్యకర్తలకు దిశానిర్దేశనం చేశారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, రహ్మత్ నగర్ ఇంచార్జ్ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, పి. విష్ణువర్ధన్ రెడ్డి, కోరుకంటి చందర్, దివంగత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత నాయకులు పాల్గొన్నారు.

## మినీ ట్యాంక్ బండ్ లేక్ వ్యూ పాయింట్‌ను ప్రారంభించిన మంత్రి జూపల్లి



8లో..

## ఇందిరమ్మ రాజ్యం అంటే కాంగ్రెస్ మార్క్ పోలీస్ రాజ్యమా?



2లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 11-09-2025


## కళాశాలలో నూతన కమిటీలు ఏర్పాటు చేసిన ఏబీవీపీ

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ బోధన్ శాఖ ఆధ్వర్యంలో పట్టణం లోని కళాశాలలో విద్యార్థులతో నూతన కమిటీ ఎన్నుకొన్నారు. బుధవారం పట్టణంలోని కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. అనంతరం కళాశాలలో ఏబీవీపీ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ కార్యదర్శి సమీర్ మాట్లాడుతూ.. ప్రపంచం లో 60 లక్షల మెంబర్షిప్ తో అతి పెద్దదైన సంస్థ ఏబీవీపీ అని అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులతో పాటు సమస్యల పట్ల ప్రశ్నించాలని అన్నారు. విద్యార్థులకు రావలిసిన 8,700 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను ప్రభుత్వం వెంటనే విడుదల చెయ్యాలని అన్నారు. విద్యార్థులు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వీటిని విడుదల చెయ్యక పోతే ప్రభుత్వం పై ఏబీవీపీ ఆందోళన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సంజయ్, తెలంగాణ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్స్ అక్షయ్, అజయ్ సంయుక్త కార్యదర్శులు లెనిన్, నెహ్రూ, హనుమంతు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గొంతు నులిపి మహిళ హత్య..

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**



సాలూర మండల కేంద్రంలో మంగళవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న మహిళను( 64) గొంతు నులిపి చంపినట్లు ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. ఇంట్లో నిద్రిస్తున్న నాగవ్వను ఆమె మరిది చిన్న గంగారం, అతని భార్య, కుమారుడు గొంతు నులిసి చంపినట్లు. ఆమె వద్దనున్న బంగారం కోసం ఈ హత్యకు పాల్పడినట్లు ఎస్ఐ వివరించారు.

## చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి...

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**



చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం 16వ వార్డ్ రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం పట్టణాధ్యక్షుడు మల్లెపూల శంకర్ మాట్లాడుతూ..నైజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన మహా యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సురేష్, సభ్యులు ధర్మయ్య, గంగాధర్, లక్ష్మణ్, గంగాధర్, సుధాకర్, నాగయ్య, మోహన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శం

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం అని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వినాయక్ నగర్ లో గల ఐలమ్మ విగ్రహానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ అంకిత్, ఇతర జిల్లా శాఖల అధికారులు, వివిద కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమైన పోరాటం చేశారని గుర్తు చేశారు. తన హక్కుల కోసం ఎలుగెత్తి చాటిన సాహస వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నర్సయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి వేదిక

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

చిన్న చిన్న వివాదాలు, పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ ఒక అద్భుతమైన అవకాశం అని ఎడపల్లి ఎస్సై రమ తెలిపారు. 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ట్రాఫిక్ చలానాలు, చిన్న క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు, కోర్టుల్లో పెండింగ్లో ఉన్న ఇతర చిన్న కేసులను లోక్ అదాలత్లో పరిష్కరించుకోవచ్చని వివరించారు. దీంతో కక్షిదా రులకు సమయం, డబ్బు ఆదా అవుతుందని రమ తెలిపారు. లోక్ అదాలత్లో పరిష్కారమైన కేసులకు కోర్టు ఫీజులు చెల్లించాల్సిన అవసరం ఉండదని, రాజీ చేసుకున్న కేసులకు మళ్లీ అప్పీల్ చేసే అవకాశం ఉండదని ఆమె స్పష్టం చేశారు. కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సులభంగా సమస్యలు పరిష్కరించుకోవడానికి ఇది మంచి వేదిక అని ఎస్సై రమ అన్నారు.




## విపత్తు సమయాలలో సమర్థవంతంగా సేవలు అందించాలి

### 'ఆపద మిత్ర' మాస్టర్ ట్రైనర్లకు అదనపు కలెక్టర్ కుమార్ హితవు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

అనుకోని రీతిలో ప్రకృతి విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. మాస్టర్ ట్రైనర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న ఐదుగురు ఆపద మిత్ర వాలంటీర్లు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ను కలిశారు. జిల్లాలో 300 మంది ఆపద మిత్ర వాలంటీర్లు మొదటి విడత శిక్షణ పూర్తి చేసుకోగా, వారిలో నిజామాబాద్ జిల్లా నుంచి ఐదుగురిని, ఖమ్మం జిల్లా నుంచి ఐదుగురు, నల్లగొండ జిల్లా నుంచి పది మందిని మాస్టర్ ట్రైనింగ్ కోసం ఎంపిక చేసి బెంగళూరులోని ఆర్. ఏ. ముండ్కూరు ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ అకాడమీలో 21 రోజుల పాటు మరింత మెరుగైన శిక్షణ అందించారు. నిజామాబాద్ జిల్లా నుండి ఎన్.సురేఖ, జె. జమున, బి. రాజు, టి. వెంకటేష్, జి. సునీల్ శిక్షణను పూర్తి చేసుకుని వచ్చిన సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ వారిని అభినందిస్తూ మాస్టర్ ట్రైనర్ సర్టిఫికెట్లను అందజేశారు. మూడు వారాల పాటు బెంగళూరులో అందించిన శిక్షణలో నేర్చుకున్న అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్, బృందాలు ప్రతీ చోట అందుబాటులో ఉండే అవకాశాలు లేనందున విపత్తు సమయాలలో తక్షణమే స్పందించి సహాయ కార్యక్రమాలు చేపట్టేలా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ అందించడం జరుగుతోందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు. మాస్టర్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వాలంటీర్లు మిగతా వాలంటీర్లకు విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి అనే అంశాలపై మెళుకువలు తెలుపాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గుర్తుంచుకుని విపత్తులు వాటిల్లిన సమయాల్లో సుశిక్షితులైన సైనికుల వలె సమర్ధవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ డి-సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 'ఇందిరమ్మ రాజ్య మంటే కాంగ్రెస్ మార్క్ పోలీస్ రాజ్యమా...?'

### ఆర్మూర్ లో యదేచ్ఛగా పోలీసు ఆరాచకాలు
### పోలీసుల తీరుపై నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఇందిరమ్మ రాజ్య మంటే కాంగ్రెస్ మార్క్ పోలీస్ రాజ్యమా...? అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఆర్మూర్ పట్టణంలో యదేచ్ఛగా పోలీసు ఆరాచకాలు కొనసాగుతు న్నాయని, కొందరు పోలీసు అధికారు లు అధికార పార్టీ నేతలకు తొత్తులుగా మారి కాంగ్రెస్ సేవలో తరిస్తున్నారని ఆయన ఆరోపించారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా ఆర్మూరులో యువకులు పెద్దఎత్తున డీజే లలో మళ్లీ కేసీఆరే రావాలి, కారే రావాలి అని పాటలు వింటూ డ్యాన్స్ లు చేస్తే వారిపై పోలీసులు అక్రమ కేసులు పెట్టారని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు . కేసీఆర్ పాటలు వింటే పోలీసుల కెందుకు అభ్యంతరం అని ఆయన నిలదీశారు. దళిత యువకుడు రోహిత్ ను పోలీసులు అక్రమంగా నిర్బంధించి రెండు రోజులుగా చిత్రహింసలు పెడుతున్నారని, రోహిత్ కోసం ఆయన కుటుంబ సభ్యులు విలపిస్తున్నా పోలీసులకు కనికరం లేదని జీవన్ రెడ్డి అన్నారు. తాను ఎన్ని సార్లు ఫోన్ చేసినా పోలీసు అధికారులు స్పందించలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. మీరు ప్రజలను కాపాడే పోలీసులా..? హింసించే కాంగ్రెస్ కార్యకర్తలా..? అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్మూర్ లో అధికార పార్టీ అండదం డలతో తెల్లార్లు పేకాట క్లబ్ లు జోరుగా నడుస్తున్నాయని, మట్కా, జూదమాడుతున్నారని, విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని, నల్లమట్టి స్మగ్లింగ్ సాగుతోందని, వారిని పట్టుకోకుండా కేసీఆర్ ను అభిమానించే వారిపై పోలీసులు ప్రతాపం చూపడం ఎక్కడి న్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీ నేతలకు తొత్తులుగా మారి ఆకృత్యాలకు పాల్పడుతున్నారన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏనాడైనా ఇలాంటి చిల్లర పనులు చేశామా..? అభివృద్ధికి తప్ప అరాచకాలకు చోటిచ్చామా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కు తొత్తులుగా మారి అరాచకాలకు పాల్పడుతున్న పోలీస్ అధికారుల పేర్లు పింక్ బుక్ లో ఎక్కిస్తున్నామన్నారు. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వ మేనని, కాంగ్రెస్ కు ఊడిగం చేస్తున్న వారి లెక్కలు తెలుస్తామని ఆయన హెచ్చరించారు. పోలీసు నిర్బంధంలో ఉన్న రోహిత్ ను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోలీస్ స్టేషన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. రోహిత్ అక్రమ నిర్బంధంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, మానవ హక్కుల కమిషన్ కు, ఎస్సీ కమిషన్ కు పిర్యాదు చేస్తామని జీవన్ రెడ్డి వెల్లడించారు.

## సాయుధ పోరాట ధీర ఐలమ్మ

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఈనాటి మహిళలకు రక్షణ కవచం అని, మహిళలను అబల అని వెక్కిరిస్తున్న రోజులలో సబలగా, సాయుధ పోరాట వీరనారిగా చాకలి ఐలమ్మ తెలంగాణ గడ్డపై జీవించిందని సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ. పోశన్న అన్నారు. బుధవారం ఆయన పాఠశాలలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడారు. అన్యాయాన్ని ఎదిరించడం మహిళల తరం కాదు అన్న రోజుల్లోనే దేశ్ముఖ్ లు, పటేల్ పట్వారి, జమిందార్ల ఆగడాలను నిలసించి చాకలి ఐలమ్మ చరిత్ర సృష్టించిందని, మహిళలు ధైర్యంతో ముందడుగు వేస్తే విజయాలు సొంతమవుతాయని, సమాజం దాసోహం ఉంటుందని చాకలి ఐలమ్మ నిరూపించిందన్నారు. విద్యార్థులు చిన్నప్పటినుంచే చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలను గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి తెలుగు ఉపాధ్యాయుడు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ పల్లెటూరులో జన్మించిన చాకలి ఐలమ్మ తన ఊరు కేంద్రంగా జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ధైర్యంగా ఎదిరించారని తెలిపారు. పోరాడే కార్యక్రమంలో భర్త, పిల్లలు దూరమైన సమాజానికి మేలు చేయాలన్న తలంపుతో మొక్కవోని దీక్షతో కరడుగట్టిన చాందసవాదులను, తరతరాలుగా పేద ప్రజలకు కంటకంగా తయారైన వారిని జంకుగొంకు లేకుండా ఎదిరించిందని వివరించారు. రాణి రుద్రమ రాజ కుటుంబం నుంచి వచ్చిన వీరనారి అయితే, చాకలి ఐలమ్మ బడుగు వర్గాల నుంచి ఉద్భవించిన వీర నారీ అని విషదీకరించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు



పోశన్న, ఉపాధ్యాయులు గోపాల్, విద్యాసాగర్, ఘనపురం దేవేందర్, కృష్ణం రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయి మండల ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులుగా సురేష్, రాజ్ కుమార్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

ఇందల్వాయి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లు ఈ. సురేష్, వి రాజ్ కుమార్ మండల స్థాయి ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఆయా మండల స్థాయిలలో ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని ఘనంగా సన్మానించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గన్నారం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న ఈ. సురేష్, సిర్నాపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న వి. రాజ్ కుమార్ మండల స్థాయిలో ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఇందల్వాయి



మండలంలోని ఫిజికల్ డైరెక్టర్లు రాజేశ్వర్, సాయిరాధా, సునీత వారిని అభినందించారు.

## కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు వేతనాలు పెంచాలి

### ఖాళీలు భర్తీ చేసి పనిభారం తగ్గించాలి
### యూనియన్ ఆధ్వర్యంలో ఏ ఎస్ పి డి రాధారెడ్డికి వినతి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్ ఎస్ పి డి కార్యాలయంలో ఏ ఎస్ పి డి రాధారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. ఎల్. పద్మ, ఎం. సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. పని భారం విపరీతంగా పెరిగిందన్నారు. రిటైర్ అయిన కార్మికులకు గ్రాట్యూటీ చెల్లింపులు లేవన్నారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతుంటే, సిబ్బంది సంఖ్య తగ్గుతుంధని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన, కొత్తగా మంజూరైన కేజీబీవీలకు తగిన సిబ్బందిని నియమించలేదన్నారు. డ్యూటీ చార్ట్, వీక్లీ ఆఫ్ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ఒకవైపు ధరలు పెరుగుతుంటే, వేతనాలు పెరగక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పని భారం విపరీతంగా పెరిగి కేజీబీవీ వర్కర్లు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా నాన్ టీచింగ్ వర్కర్లకు వేతనాలు రూ.26వేలకు పెంచాలని, పని భారం తగ్గించాలని, ఖాళీ పోస్టులను, భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాన్ టీచింగ్, వర్కర్లకు నైట్ డ్యూటీ లను రద్దు చేయాలని, హెల్త్ ఇన్సూరెన్స్ ని అమలు



చేయాలని, రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాడ్యుటీని చెల్లించాలన్నారు. అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షంలో ఎస్పిడి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కే. సూర్యం, అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, శశికళ, అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శులు వీరమని, లక్ష్మీ, రాష్ట్రనాయకులు సునీత, అశోక్, రాములమ్మ పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 11-09-2025


# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి బుధవారం సాయంత్రం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు, ప్రభుత్వ కార్యాలయ భవనాలపై సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు, ఉపాధి హామీ కూలీలచే పంట పొలాల్లో ఇసుక మేటలు తొలగింపు, ఈజీఎస్ కాంపోనెంట్ మెటీరియల్ పనుల పురోగతిపై ఎంపీడీఓలు, ఎంపీఓలు, హౌసింగ్ ఏ.ఈలు, ఏపీఓ లు, ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. పై అంశాలలో ప్రగతి గురించి ఒక్కో మండలం వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వల్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ముందుకు రాని వారి స్థానంలో అర్హులైన కొత్త లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని ఇందిరమ్మ కమిటీల ద్వారా కొత్త లబ్ధిదారులకు తెలియజేస్తూ, అందరూ మార్కింగ్ చేసుకుని నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని అన్నారు. లబ్ధిదారులకు సెర్ప్, మెప్మా ద్వారా రుణాలు మంజూరు అయ్యేలా చొరవ చూపాలన్నారు. అదేవిధంగా డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులను వెంటనే గుర్తించి జాబితాలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. కాగా ఇటీవల భారీ వర్షాలకు ఇసుక మేటలు వేసిన ఆరు మండలాల్లోని పంట పొలాల్లో ఉపాధి హామీ కూలీలతో ఇసుక మేటలు తొలగింపజేయాలని అన్నారు. పనుల జాతరలో భాగంగా మెటీరియల్ కాంపోనెంట్ కింద మంజూరీ తెలిపిన మేజిక్ సోక్ పిట్లు, పశువుల కొట్టాలు, వర్మీ కంపోస్ట్ తదితర నిర్మాణ పనులను వెంటనే చేపట్టి, సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా, జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేసేందుకు వీలుగా మరోసారి క్షేత్రస్థాయిలో కార్యాలయాల భవనాలను పరిశీలించి, సమగ్ర వివరాలతో నివేదికలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఈ.ఈ నివర్తి, డీపీఓ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి జె. గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పీ. సాయి చైతన్య ఆదేశానుసారం కమిషనరేట్ కార్యాలయంలో నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వరెడ్డి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా చాకలి ఐలమ్మ ఫోటోకు పూలమాలలు వేసిన ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ ఆస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు. ఈ వర్ధంతి సందర్భంగా ఆఫీస్ సూపరిండెంట్లు శంకర్, బషీర్, వనజ రాణి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్, తిరుపతి, సిసిఆర్బి సి.ఐ సతీష్, సిబ్బంది, సెంట్రల్ కంప్లైంట్ సెల్, పోలీస్ కంట్రోల్ రూమ్, ఐటి కోర్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది, డి.పి.ఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో చాకలి ఐలమ్మ వర్ధంతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంలో బుధవారం మండల రజక సంఘం ఆధ్వర్యంలో వీర వనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు ఆమె చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రజక సంఘం నాయకులు మాట్లాడుతూ...1919లో వరంగల్ జిల్లాలో జన్మించిన చిట్యాల చాకలి ఐలమ్మ నిమ్నజాతులలో ఒక ఆణిముత్యం అని కొనియాడారు. రజాకార్ల అరాచకాలను ఎదిరించి,నిమ్న జాతుల పక్షాన పోరాడిన ధైర్యశాలి అని గుర్తుచేసుకున్నారు. దొర అనే వ్యవస్థకు వ్యతిరేకంగా భూ పోరాటాన్ని నిర్వహించి,సుమారు పది లక్షల ఎకరాలను పేదలకు పంపిణీ చేయడంలో ఆమె కీలక పాత్ర పోషించారని అన్నారు. ఐలమ్మ ఆదర్శాలను, ఆమె పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం కార్యదర్శి మల్లెపూల శ్రీనివాస్, సభ్యులు మల్లెపూల భాస్కర్, నాగయ్య,సాయిలు,నరేందర్, హన్మాండ్లు,గంగశేఖర్, లింగవ్వ,సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరుపై దృష్టి భారించాలి

**లెక్చరర్లకు డిఐఈఓ రవికుమార్ ఆదేశం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రతి అధ్యాపకుడు విద్యార్థుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారా మొదటి పీరియడ్ లోనే హాజరు తీసుకోవాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమల పూడి రవికుమార్ ఆదేశించారు. నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ అధ్యక్షత న అధ్యాపకుల, బోధనేతర సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి అధ్యాపకుడు కళాశాలకు హాజరు కాని విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని, వారిని కళాశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధ్యాపకులు ప్రతి నెల పరీక్షలతో పాటు ప్రతిరోజూ స్లిప్ టెస్ట్ లు నిర్వహించి మార్కులను రిజిస్టర్లలో ఎంట్రీ చేయాలని ఆదేశించారు. అలాగే చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి సమన్వయంతో అన్ని సబ్జెక్ట్ లలో సన్నద్ధం చేయాలని ఆదేశించారు. మొదటి సంవత్సరం విద్యార్థుల అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని బోధనేతర సిబ్బందినీ ఆదేశించారు. ప్రతి విద్యార్థి అపార్, పెన్ నెంబర్ గుర్తింపుతో పాటు యుడైస్ పనులను కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ కోరిన మేరకు అదనపు అధ్యాపకుల కొరత తీర్చేందుకు ఇంటర్ బోర్డు అధికారుల దృష్టికి తీసుకు వస్తానని హామీ ఇచ్చారు.



## సీఎంకు, కేంద్ర రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ సుమన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలన్నింటిని తిరిగి శాశ్వత సభ్యత్వం కల్పిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసి ఉద్యోగుల మనోభావాలను గుర్తించి స్పందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి, కేంద్ర రాష్ట్ర నాయకులకు నిజామాబాద్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత 12 సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పటికీ ఉద్యోగ లోకం అణిచివేతకు గురవుతున్న తరుణంలో తెలంగాణ ఉద్యోగులకు అఖిలభారత ఉద్యోగ సమైక్య జాతీయ ఉపాధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హుస్సేనీ (ముజీబ్) ప్రత్యేక చొరవతో తెలంగాణా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలన్నింటిని తిరిగి శాశ్వత సభ్యత్వం కల్పిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసి ఉద్యోగుల మనోభావాలను గౌరవించిన తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు, జి ఏ డి అధికారులకు, ముఖ్యంగా ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీమారం జగదీశ్వర్, రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ కు, ఎంప్లాయిస్ జేఏసీ నిజామాబాద్ జిల్లా పక్షాన, టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్ పాల్గొన్నారు.



## 13న జిల్లా కబడ్డీ అసోసియేషన్ అత్యవసర సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13న అసోసియేషన్ కార్యవర్గ అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి గంగాధర్ రెడ్డి తెలిపారు. జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షుడు అంధ్యాల లింగయ్య, ప్రధాన కార్య దర్శి గంగాధర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఈ అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్లు గంగాధర్ రెడ్డి తెలిపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ అందరూ నిజామాబాద్ కలెక్టర్ గ్రౌండ్ లో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## ఎడపల్లి ఉర్దూ పాఠశాలలో మిషన్ సంకల్ప్ పై అవగాహనా

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




ఎడపల్లి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో మహిళా,శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మిషన్ శక్తి సంకల్ప్ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 2నుండి 12వ తేదీ వరకు జరిగే ఈ పది రోజుల కార్యక్రమాన్ని జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా మిషన్ కోఆర్డినేటర్ స్వప్న మాట్లాడుతూ, బేటీ బచావో, బేటీ పడావో పథకం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు, ముఖ్యంగా కౌమార దశలోని బాలికల ఆరోగ్యంపై ఆమె ప్రత్యేకంగా సూచనలు చేశారు. రక్తహీనతను నివారించడం, మహిళలు, పిల్లల్లో వచ్చే క్యాన్సర్ లక్షణాలను ముందుగా గుర్తించడం, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. అంతేకాకుండా, పోక్సో చట్టం,బాల్య వివాహాల నిరోధక చట్టం వంటి ముఖ్యమైన అంశాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. లింగ వివక్ష వంటి సామాజిక సమస్యలపై కూడా విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు పి.పుష్ప, అంగన్వాడీ టీచర్ గంగమణి తదితరులు పాల్గొన్నారు.




## 12న యంచలో మహా పితృతర్పణాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / నవీపేట్



నిజామాబాద్ జిల్లా,నవీపేట మండలం,యంచ గ్రామంలోని పవిత్ర గోదావరి నది తీరాన ఉన్న శ్రీ ఓం జగదాద్రి దేవి ఆలయం శుక్రవారం నాడు ఒక అద్భుత ఆధ్యాత్మిక కార్యక్రమానికి వేదిక కానుందని నిర్వాహకులు తెలిపారు. పితృపక్షాల సందర్భంగా,శ్రీ ఓం పంచశక్తి పీఠాధిపతి శ్రీ ఓం శ్రీజ్ఞానశక్తింద్ర స్వామీజీ ఆధ్వర్యంలో ఇక్కడ సామూహిక మహాపితృతర్పణాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈకార్యక్రమం భరణి నక్షత్రాన్ని పురస్కరించుకుని పితృ దేవతలకు మోక్షం,అలాగే పితృ దోష నివారణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిందని, పురాణాల ప్రకారం, కురుక్షేత్ర యుద్ధంలో మరణించిన వారి ఆత్మ శాంతి కోసం శ్రీకృష్ణుడు నిర్వహించిన మహా కార్యక్రమానికి కొనసాగింపుగా ఈ తర్పణాలను నిర్వహించడం ఈ కార్యక్రమం యొక్క ప్రత్యేకత అని నిర్వాహకులు తెలిపారు. శ్రీ ఓం స్వర్ణకమల లక్ష్మీ అమ్మ సమక్షంలో వేద బ్రాహ్మణ పండితులు శాస్త్రయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని. అనంతరం మధ్యాహ్నం అన్న మహాప్రసాదం కూడా ఉంటుందని వారు తెలిపారు. ఈ పితృతర్పణాల మహా కార్యక్రమానికి భక్తులందరినీ ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గుంతలు పూడుస్తున్న ట్రాఫిక్ పోలీసులు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



వాహన దారులకు ఇబ్బందులు కలగకుండా రోడ్లపై ఏర్పడిన గుంతలు పూడుస్తున్న పోలీసులు. చలాన్ లు వేయడం లోనే కాదు వాహన దారుల ఇబ్బందులు తొలగించడం లోను ముందు ఉన్నామని నిరూపిస్తున్నారు బోధన్ ట్రాఫిక్ పోలీసులు. బోధన్ పట్టణంలో షర్బత్ కెనాల్ వద్ద ఇటీవల కాలువ మరమ్మత్తులు చేపట్టారు. కాలువ తూము మరమ్మత్తులు చేయడంతో ట్రాఫిక్ సైతం మర్లించారు. పనులు కొనసాగుతున్న సందర్భంగా రహదారి పై ఉన్న గుంతలను పోలీసులు కంకర మిశ్రమం నింపి వాటిని పుడ్చుతున్నారు. ట్రాఫిక్ పోలీసుల పనితీరుపై పట్టణ ప్రజలు,వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న ఆల్ప్రాజోలం పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



అక్రమంగా తరలిస్తున్న ఆల్ప్రాజోలం ను ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ బృందం దాడుల్లో పట్టుకున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ ఏఈఎస్ విలాస్ తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ వి. సోమిరెడ్డి ఆదేశానుసారం నిజామాబాద్ పట్టణంలోని గోశాల రోడ్డు మార్గంలో రూట్ వాచ్ నిర్వహిస్తుండగా ఖోజా కాలనీకి చెందిన అబ్దుల్ మాలిక్ వద్ద అక్రమంగా కృత్రిమ కల్లు తయారీలో వినియోగించే 609 గ్రాముల నిషేధిత ఎన్ డి పి ఎస్ సబ్ స్టాన్స్ ఆల్ప్రాజోలం లభ్యమైందన్నారు. ఈ ఎన్ఫోర్స్మెంట్ దాడుల్లో నిజామాబాద్ ఎన్ఫోర్స్మెంట్ రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వప్న, సబ్ ఇన్స్పెక్టర్ బి. రామ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ రాజన్న, నారాయణరెడ్డి, కానిస్టేబుల్ హమీద్, శివ, శ్యామ్ సుందర్ తదితరులు ఉన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 11-09-2025


# విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం...!

## పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ మరియు బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను తక్షణమే విడుదల చేయాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది వేల ఐదువందల కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలుగా ఉన్నాయని, పట్టించుకోవాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి మొద్దు నిద్రలో ఉన్నాడని అగ్రహం వ్యక్తం చేశారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఇదేనా అని ప్రశ్నించారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన రియంబర్స్మెంట్ పథకాన్ని నేడు అదే కాంగ్రెస్ ఆ ప్రభుత్వం నీరుగార్చే విధానాలకు పాల్పడడం - సిగ్గుచేటని ఆరోపించారు. ప్రభుత్వ అసమర్థత వల్ల వందలాది మంది పేద విద్యార్థులు ఎంసెట్ లో వివిధ - ఇంజనీరింగ్ కళాశాలలలో సీట్లు సాధించి పెండింగ్ - స్కాలర్షిప్ సమస్య కారణంగా సకాలంలో ఆ ఇంజనీరింగ్ కళాశాలలలో తమ సర్టిఫికెట్లు సబ్మిట్ చేయకపోవడం వల్ల వారి సీట్లను కోల్పోయారని అవేదన వ్యక్తం చేశారు. మరోవైపు బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం మీద ఆధారపడి రాష్ట్రంలో వివిధ ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు రావాల్సిన డబ్బులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులపై అదనపు భారం పడుతుందని తక్షణమే బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అందాల పోటీలకు కోట్లాది రూపాయలను దుబారాగా ఖర్చుపెట్టిన 'ప్రభుత్వానికి పేద విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు చెల్లించడానికి డబ్బులు లేవా అని అగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ విద్యా సంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం నవీన్ , సిద్దు, ప్రకాష్, మహేందర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు

# కాసీపేట 1 గనిని సందర్శించిన ఏరియా జిఎం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ఏరియా నూతన జిఎం గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ బుధవారం ఏరియాలోని కాసీపేట 1 గనిని సందర్శించారు. ఈ సందర్భంగా గని భూగర్భ లోని పని ప్రదేశాలను పరిశీలించారు. ఈసందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి లక్ష్యాలను, ఉత్పత్తి, ఉత్పాదకతలను, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించి, సంస్థకు మంచి పేరు తీసుకురావడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఆలోచించి, ఓపికతో, అనుభవం కలిగిన వారి సలహాలతో పని చేయాలని సూచించారు. ఏరియాలో కాసీపేట 1 గని మంచి ఉత్పత్తి తీసుకురావాలన్నారు. గతంలో తాను కాసీపేట గనిలో పనిచేసినప్పుడు ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేసి,లక్ష్యాలను అధిగమించే వారమని, ఉత్పత్తిని తీసుకురావడానికి అందరూ కలిసికట్టుగా పని చేసే వారిని గుర్తు చేశారు. క్రమశిక్షణకు కాసీపేట గనులు ప్రతీకగా నిలిచారన్నారు. సరైన పనిముట్లు ఉపయోగించి, నైపుణ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఇంటి నుండి హెల్మెట్ ధరించి విధులకు హాజరు కావాలని, గనిలో రక్షణతో పని చేయాలని, అప్పుడే అందరూ సంతోషంగా ఉండటం జరిగి, ఆర్థికంగా సైతం బలంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ డి రాంబాబు, గని మేనేజర్ డి సతీష్, గని రక్షణాధికారి నిఖిల్ అయ్యర్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, అండర్ మేనేజర్ హిమాలయ, సంక్షేమాధికారి మీర్జా గౌస్ జీషాన్, సర్వేయర్ ప్రభాకర్, ఖాన్ లు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, హాజీపూర్ మండలం గుడిపేట లో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు, హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు జిల్లా కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఆధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేసి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వవైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనూష, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్ల పరిశీలన

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రానున్న 2027 సంవత్సరంలో జరుగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్లను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల గోదావరి పుష్కర ఘాట్ ను మండల తహశీల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లతో కలిసి, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలోని పుష్కర్ ఘాట్ ను మండల తహసిల్దార్ రఫతుల్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోదావరి నది తీరంలో సౌకర్యాల కల్పన దిశగా పుష్కర ఘాట్ల వద్ద పరిస్థితులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గత పుష్కరాలలో గోదావరి నదిలో పుష్కర స్నానం చేసిన భక్తుల సంఖ్య, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్టాళ్లు, త్రాగునీరు, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్ ఇతర ఏర్పాట్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెత్తందారుల అణిచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ సాయుధ, భూ పోరాట ఉద్యమంలో కీలకపాత్ర పోషించి పెత్తందారుల అణిచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి హాజరై, ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పెత్తందారుల అణచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిందని, సాగు చేసే వారికి భూమి కోసం ఉద్యమించిందని తెలిపారు. తెలంగాణ భూ పోరాటానికి నాంది పలికిన మొదటి వ్యక్తి చాకలి ఐలమ్మ అని అన్నారు. నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరవుతారని, ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నిరుపేదలకు 10 లక్షల రూపాయల వరకు విలువైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. పట్టుదల, ఏకాగ్రతతో పని చేస్తే సామాన్యుడు కూడా సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగి అందరికీ ఆదర్శంగా నిలువచ్చని అన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరిరాజ్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్‌కు ఓరియంటేషన్ ప్రోగ్రాం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల అకాడమిక్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం లైఫ్ సైన్స్ విద్యార్థులకు, మధ్యాహ్నం ఆర్ట్స్ విభాగం విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఉన్న వసతులను, రిజల్ట్స్ రికార్డును, అకాడమిక్ కార్యకలాపాలను వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగరత్నం మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన పాటిస్తూ, క్రమం తప్పకుండా తరగతులకు హాజరవ్వాలని అన్నారు. చరిత్ర విభాగం అధిపతి రమేశ్ గౌడ్ విద్యార్థులకు కళాశాల నియమ నిబంధనలను వివరించారు. పరీక్షల నియంత్రణాధికారి భరత్ రాజ్ పరీక్షల నిబంధనలను వివరించారు. ఐ.క్యూ.ఏ.సి. కోఆర్డినేటర్ డాక్టర్ రాజేష్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కళాశాల కార్యక్రమాలను పరిచయం చేశారు. అకాడమిక్ కోఆర్డినేటర్ నహేద బేగం, రాహుల్, వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పీఆర్ఓ డాక్టర్ దండుస్వామి, ఎన్.సి.సి. అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. రామస్వామి, అనసూయ, ప్రతిభ, సుధాకర్, గంగాధర్, డాక్టర్ ఉమా కిరణ్, డాక్టర్ ముత్తెన్న, చంద్రశేఖర్, అర్చన, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బోధన్ లో ఉగ్ర మూలాల...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

జారండ్‌లోని రాంచీలో ఉగ్రవాద సంబంధాలు కలిగిన అషర్ డానిష్ ను కేంద్ర నిగావర్గాలు అదుపు లోకి తీసుకున్నాయి. అతనిని విచారణ చేపట్టగా లభించిన సమాచారం మేరకు దర్యాప్తు సంస్థ ప్రత్యేక బృందం బుధవారం బోధన్ పట్టణంలోని అనీషా నగర్ లో సోదాలు నిర్వహించి ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి ఎయిర్ గన్ స్వాధీన పరుచుకొని బోధన్ కోర్టులో హాజరు పరిచారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రోటరీ క్లబ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. క్లబ్ చైర్మన్ పాకాల నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 11 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారన్నారు. ఈ సన్మాన గ్రహీతలలో ఉపాధ్యాయులు బి. శ్రీలత, వి. శ్రీశైలం, పి. రోజా, కె. కళావతి, ఎం. గంగా జ్యోతి, సీమ కులకర్ణి, సిరిపురం నారాయణ, కె. రామ్ గోపాల్ రెడ్డి, పి. భాగ్యలక్ష్మి, ఆర్. గోపాల్ కృష్ణ, కె. సుజాత లను ఘనంగా సన్మానించారు. క్లబ్ తరఫున క్లబ్ సెక్రటరీ గంజి రమేష్, కాకతీయ రీజియన్ ట్రైనర్ రంజిత్ సింగ్ ఠాకూర్, ప్రాజెక్టు చైర్మన్ చంద్రశేఖర్, సభ్యులు గిరీష్ కుమార్, గౌరీ శంకర్, వీరబ్రహ్మం, దండు గోవర్ధన్, సూర్య ప్రకాష్, రాజ శేఖర్, డాక్టర్ వినోద్ పవర్, వాసు, రాంప్రసాద్ పాల్గొన్నారు.

# టీజీ సీపీ సెట్ - 2025లో జీ జీ కాలేజ్ విద్యార్థుల ర్యాంకుల హవా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలలో పీజీ కోర్సుల ప్రవేశాలకు నిర్వహించిన టీజీ సీపీ సెట్ - 2025లో గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ప్రభుత్వ కళాశాల నిజామాబాద్ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగరత్నం, అధ్యాపకులు అభినందించారు. లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ లో ఏకంగా రాష్ట్ర ప్రథమ ర్యాంకును మునిగంటి కీర్తన సాధించారు. మ్యాథమెటిక్స్ సబ్జెక్టులో అత్యధికంగా 50 లోపు ర్యాంకుల్లో 5 ర్యాంకులను జి.జి. విద్యార్థులు కైవసం చేసుకున్నారు. టోపీ దుర్గ ప్రసాద్ 2వ ర్యాంక్, నూనె అఖిల్ తేజ 5వ ర్యాంక్, పండుగ వైష్ణవి 7వ ర్యాంక్, పోతుల వైష్ణవి 24వ ర్యాంక్, గుగ్గిలం స్ఫూర్తి 35వ ర్యాంక్, సాధించారు. కంప్యూటర్ సైన్స్ లో సలిగంటి సుప్రియ 66వ ర్యాంక్ ను, బయోటెక్నాలజీలో మహమ్మద్ హసీనా 128వ ర్యాంక్, హిందిలో చింతల అఖిల 78వ ర్యాంక్, ఇంగ్లీషులో మైల గంగోత్రి 20వ ర్యాంక్, ఆల్గొట్ పూజ 63వ ర్యాంక్, షగుట్ట కౌసర్ 124వ ర్యాంకును సొంతం చేసుకున్నారు. జువాలజీలో విద్యార్థులు మొత్తం 18 ర్యాంకులు పొందగా 100 లోపు ర్యాంకుల్లో ఫరియల్ తాబ 18వ ర్యాంక్, జియా కౌసర్ 96వ ర్యాంక్, అరోరా నౌరినె 98వ ర్యాంకులతో మెరిశారు. అత్యద్భుతమైన ప్రతిభ పాటవాలు చూపి విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# బీసీ రిజర్వేషన్లకై రాజ్యాంగ సవరణ చేయాలి

## జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన దీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



బీసీ రిజర్వేషన్లకై రాజ్యాంగ సవరణ చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షను గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు నేన్నెల నరసయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ, జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలని, గత 40 సంవత్సరాల నుండి ఉద్యమాలు నడుస్తున్న నేపథ్యంలో ఉద్యమాలకు తలొగ్గిన అనేక రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానాలు చేశాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో 1996, 2008, 2010, లో బీసీ రిజర్వేషన్లపై తీర్మానం చేశారని, 2014 తర్వాత రెండు రాష్ట్రాలు విడిపోయిన అనంతరం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలు వీటిపై తీర్మానాలు చేశాయని తెలిపారు. జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు చట్టసభలలో 14 శాతం ప్రాతినిధ్యం లేదని, అలాగే ఉద్యోగాలలో కేంద్రం ప్రభుత్వం ఇచ్చేది 15 శాతం మాత్రమే అని, రాష్ట్రంలో స్థానిక సంస్థలలో 22 శాతం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఇచ్చేది 9 శాతం మాత్రమే అని అన్నారు. రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు ఉంటే రాష్ట్ర రాజకీయాల్లో బీసీలకు ఇచ్చే రిజర్వేషన్ 11 శాతం మాత్రమే అని, రాజ్యాంగంలో ఎక్కడ 50 శాతం రిజర్వేషన్లు దాటద్దని అనలేదని, సుప్రీంకోర్టు తీర్పును బూచిగా చూపిస్తూ, కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యుఎస్ పేరుతో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 103 సవరించి 10 శాతం రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని అడుగుతుంటే కుంటి షాకులు ప్రభుత్వాలు చెబుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా బీసీలకు రావాల్సిన ప్రజాస్వామ్య వాటాకై రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు పంచాయితీ నుండి పార్లమెంట్ వరకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్వేల్లి వెంకన్న, శాఖ పూరి భీమ్సేన్, చలిమెల అంజన్న, లంక సతీష్, కీర్తి రవి, కామ రాజకుమార్, గక్కల సంతోష్, రాచమల్ల రాజేశ్వరి, చంద్రగిరి చంద్రమౌళి లు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
11-09-2025
5

# గ్యాంగ్‌స్టర్ నయీం బినామీల ఆస్తుల క్రయవిక్రయాలపై నిషేధం

(మొదటి పేజీ తరువాయి)..





GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Registration and Stamps Department – Notification under Section 22-A(1)(e) of Registration Act, 1908 Prohibiting Registration of the (327) properties illegally acquired by Nayeemuddin @ Nayeem and his Associates - Orders - Issued.

REVENUE (REGISTRATION.I) DEPARTMENT

G.O.Ms.No.89 Dated:08-08-2025
Read the following:

1. Common judgment of the Hon'ble High Court in WA Nos.343 of 2015, 232 of 2012 and 352 dated 23.12.2015.
2. From C&IG of R&S, Telangana, Hyd., letter No.G2/327/2021, dt.25.9.2021.
3. From C&IG of R&S, Telangana, Hyd., letter No.G2/5402/2016, dt.08.08.2024.

****

ORDER:

Section 22-A (1) (e) of Registration Act, 1908 reads as "any documents or class of documents pertaining to the properties the State Government may, by notification prohibit the registration in which avowed or accrued interests of Central and State Governments, Local Bodies, Educational, Cultural, Religious and Charitable Institutions, those attached by Civil, Criminal, Revenue Courts and Direct and Indirect Tax Laws and others which are likely to adversely affect these interests".

2. The Hon'ble High Court in its orders dated 23-12-2015 in W.A.Nos.232/2012, 352/2013 and 343/2015 has ordered that the properties covered under clause (e) of Section 22-A shall be notified in the official gazette of the State Governments and shall be forwarded, along with the list of properties, and a copy of the relevant notification/gazette to the concerned registering authorities under the provisions of Registration Act and shall also place the said Notification /Gazette on the aforementioned websites of both the State Governments.

3. Accordingly, in the letter 2nd and 3rd read above, the Commissioner and Inspector General of Registration and Stamps Telangana, Hyderabad has furnished a list of 327 properties purportedly acquired by the Nayeemuddin @ Nayeem and his associates and requested to publish Gazette Notification for prohibiting the same for registration.

4. Government, after careful examination, hereby decide to publish the list of 327 properties illegally acquired by the Nayeemuddin @ Nayeem and his associates to be considered under Section 22-A(1)(e) of Registration Act, 1908. Accordingly, the following notification shall be published in an extraordinary issue of the Telangana Gazette dated:08-08-2025.

యాక్ట్ సెక్షన్ 22 ఏ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసే విధంగా కోరడమే గాక అధికారిక గెజిట్ వెబ్సైట్లో వివరాలు ఉంచేందుకు కోరింది. జిల్లాల న్యాయస్థానాల్లో నయీమ్, అతని కుటుంబ సభ్యులు, ప్రధాన అనుచరులు, అతని వెంట ఉన్న వారిపై నమోదైన నమోదైన 327 క్రిమినల్ కేసుల్లో ఉన్న ఆస్తుల విక్రయాలపై నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తేదీ 08/08/2025 న రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు గెజిట్ విడుదల చేస్తూ ఉత్తర్వులు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆయా జిల్లా కలెక్టర్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్‌లో సవివరంగా పేర్కొనబడిన ఆస్తుల వివరాలను ప్రాపర్టీ రిజిస్టర్లలో నమోదు చేయాల్సింది. ఈ ఆస్తుల వివరాలలో రూపొందించిన సర్వే నెంబర్లలో కలిగి ఉన్న కోట్ల విలువ చేసే భూములు, ప్లాట్లు, బహుళ అంతస్తుల భవనాల పై ఎటువంటి క్రయ విక్రయాలు జరపరాదని, గతంలో జరిగిన వాటిని గుర్తించి భవిష్యత్తులో వాటిపై పిఓపి రిజిస్టర్ లో నమోదైన ఆస్తులపై బ్యాన్ విధించాల్సి ఉంటుంది. గ్యాంగ్ స్టార్ నయీం భువనగిరి వాస్తవ్యుడు కావడంతో, భువనగిరి పరిసర ప్రాంతాలలో, యాదగిరిగుట్ట ప్రాంతాలలో కలిగి ఉన్న సబ్ రిజిస్ట్రేషన్లలో విలువైన భూములను, ఓపెన్ ప్లాట్ లను, భవనాల సుమారు 59 డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు, ప్రభుత్వం ప్రకటించిన ఘజిట్ నోటిఫికేషన్ లో పేర్కొన్న క్రిమినల్ కేసుల్లో ఉన్న వివరాలు విధితంచేస్తున్నాయి. తదుపరి రంగారెడ్డి జిల్లా మహబూబ్నగర్ జిల్లా, మేడ్చల్ మల్కాజ్ గిరి,ఖమ్మం, కరీం నగర్ జిల్లాలలో ఉన్నాయి. గ్యాంగ్ స్టార్ నాయిం అక్రమ ఆస్తులపై గతంలో ఈడి, ఇన్కమ్ టాక్స్ అధికారులు కీలక నిర్ణయాలు తీసుకొని నయీం కుటుంబ సభ్యులు, అతని అంచులకు వివిధ చట్టాల కింద నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అంతేగాక అతని కుటుంబ సభ్యులు అనుచరులపై తెలంగాణ జిల్లాల్లోని వివిధ కోర్టుల్లో క్రిమినల్ కేసులో వారిపై నమోదైన విషయం కూడా పాఠకులకు తెలిసిందే. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు, ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర, గోవా, చత్తీస్గడ్ రాష్ట్రాలలో నాయిం సామ్రాజ్యం విస్తరించి ఉన్న విషయం కూడా తెలిసిందే. మాఫియా డాన్ నాయిం సంపాదించిన అక్రమ ఆస్తులుపై ఈ డి విచారణ జరిపి 35 హత్యలు హత్యాయత్నాలు, కోట్లాది రూపాయలు విలువ చేసే ఇతరుల భూములు పై బాగా తో పాటు 1,67,117 చదరపు అడుగుల ఇళ్ల స్థలాలు, 29 భవనాలు అతను, అతని కుటుంబ సభ్యులు, అనుచరులు కలిగి ఉన్నట్లు అప్పట్లో ప్రభుత్వం వేసిన సిట్ అధికారులు వెల్లిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇన్కమ్ టాక్స్, తో పాటు ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ (ఈ డి) ప్రివెన్షన్ ఆఫ్ బినామీ ప్రాపర్టీస్ ట్రాన్సాక్షన్ కింద అప్పట్లో నోటీసులు జారీ చేసి అనే విషయం కూడా తెలిసిందే వీటి ఆధారంగా ఈడి అధికారులు రంగారెడ్డి జిల్లా ప్రతీక ఈడి కోర్టులో పిఎంఎల్ఏ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన విషయం కూడా తెలిసిందే. వారు కోర్టు జారీ చేసిన సమన్లు గ్యాంగ్ స్టార్ నయీమ్ కుటుంబ సభ్యులు అతని అనుచరులు కేసుల్లో ఉన్నవారు తీసుకోకుండా తప్పించుకొని తిరుగుతున్నట్లు ఈడి గుర్తించి నాన్ బెయిలబుల్ వారెంట్లను ఇటీవల జారీ చేసింది. ఇదిలా ఉండగా నయీం బతికున్న సమయాల్లో పేదల భూములను బలవంతంగా లాక్కొని డబ్బు సంపాదనకు పాల్పడినవారు అనేక క్రిమినల్ కేసుల్లో ఇరుక్కుని కోర్టు చుట్టూ తిరుగుతున్న విషయం తెలిసిందే. కానీ కాలా అనుగుణంగా గత బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకొని ప్రభుత్వ పెద్దలతో కలిసి ఉంటూ తమ ఆస్తులను దక్కించుకోవడమే గాక, లీడర్లుగా చలామణి అవుతున్నారు. 2023లో బిఆర్ఎస్ ఓటమి పాలు కావడంతో మనిషి తన శరీరంపై ఉన్న చొక్కలను మార్చినంత సమయంలోనే పార్టీలను మార్చి కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవులు పొందడమే గాక ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో తామే సన్నిహితంగా ఉండే లీడర్లమంటూ సోషల్ మీడియాలలో పోస్టులు పెట్టు కుంటూ తమ అక్రమ ఆస్తులను రక్షించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక లీడర్ అయితే హైదరాబాద్ కు సమీపంలోని రెండు గ్రామాలకు చెందిన భూముల కాగితాల్లో ఉన్న లొసుగులను అసరాచేసుకొని తాను మండల స్థాయి నాయకుడిని అంటూ వెంచర్ చేస్తున్నాడంటూ పుకార్లు షికారులు చేస్తున్నాయి. అయినా సిట్ కేసుల్లో పదుల సంఖ్యలో వీరి పై గతంలో సీట్ చేసిన క్రిమినల్ కేసులో ఉన్న వైట్ కలర్ ఆర్డర్లు కోర్టులకు చాటుమాటుగా హాజరై వారి అనుచరులతో ముఖం చాటేసుకొని వెళ్ళిపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటువంటి క్రిమినల్ రికార్డు కలిగి ఉన్న వారు ఎమ్మెల్యే అనుచరులమంటూ అధికారులను మచ్చిక చేసుకుంటూ చలామణి అవుతున్నారని ప్రజలు చెప్పుకోవడం విశేషం. గతంలో ఎన్నో డబల్ రిజిస్ట్రేషన్లు ఇతరుల పై పట్టాలు చేసుకుని వారి స్వార్ధ ఆర్థిక ప్రయోజనాలను బుద్ధి చేసుకోవడానికి, ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరిగేవారు ప్రజా ప్రతినిధుల వెంట తిరుగుతూ వారి పద్ధతులను మార్చుకోకుండా భూ వ్యాపారాలకు పాల్పడుతున్నట్లు ప్రజల ఆరోపణలు కోకా కొల్లాలు. పూటకో పార్టీ మార్చే నాయకులను నియోజకవర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే ప్రజాప్రతినిధులు వారి మరకలను అంటించుకోకుండా వారికున్న నిజాయితీ, కార్యదీక్ష, వారిపట్ల ప్రజలకు ఉన్న ప్రేమను చాటుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# షీ టీమ్‌తో మహిళలు, పిల్లలకు భద్రత, భరోసా

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



మహిళలు, పిల్లలకు భద్రత, భరోసా కల్పించడం కోసమే షీ టీం పనిచేస్తుందని జిల్లా షీ టీం ఇంచార్జ్ ఎస్ఐ హైమ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మిమ్స్ జూనియర్ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు జిల్లా షీ టీం ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా షీ టీం ఇంచార్జ్ ఎస్ఐ హైమ మాట్లాడుతూ, ముందుగా జిల్లాలో ఉన్న షీ టీమ్, దాని ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని పరిణామాల గురించి, ఈవ్ టీజింగ్, టి సేవ్ అప్లికేషన్ తదితర అంశాల గురించి, ఫోకో యాక్ట్, సోషల్ మీడియా, దాని పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి, సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలని, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు. అత్యాశకు పోయి సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలకు, లోన్ యాప్ లకు గురవుతున్నారని, వాటి జోలికి పోకుండా ఉండాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వగలరని తెలిపారు. అదే విధంగా మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే డయల్ 100కి ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు శ్రవణ్, జ్యోతి, సతీష్, శ్రీలత, శైలజ, కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఐలమ్మ కు ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో సిపిఎం నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య రచించిన అమెరికా విష కౌగిలి, భారతదేశ భవిష్యత్తు అను పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంతంలో దేశ్ ముఖ్, రజాకార్ల, భూస్వాముల ఆగడాలపై వీరోచితమైన పోరాటాన్ని కుల మతాలకు అతీతంగా కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో ప్రజలు పోరు సాగించారని, ఈ పోరాట ఫలితంగా వెట్టి చాకిరీ నుండి ప్రజలు విముక్తి పొంది, పది లక్షల ఎకరాల భూమిని పొందడం జరిగిందన్నారు. కానీ నాటి నైజాం రజాకార్ల వారసులైన ఆర్ఎస్ఎస్, బిజెపిలు చాకలి ఐలమ్మ చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ, పోరాట స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. నాడు నైజాం ప్రభువుకు, నేడు కార్పొరేట్ సంస్థలకు గులాంగిరి చేస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపిలకు తగిన బుద్ధి చెప్పాలి పిలుపునిచ్చారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు భయపడ్డ దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ రైతాంగాన్ని ఉరితాడు ఎక్కించబోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాన్ని తిప్పి కొట్టడం కోసం చాకలి



ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజలు పోరు సాగించి, మతోన్మాద ఆర్ఎస్ఎస్, బిజెపి కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాస ప్రకాష్, ఐఆర్సిపి రాష్ట్ర నాయకులు కామిల్ల జయరావు, సామాజిక ఉద్యమ నాయకులు కనుకుంట్ల మల్లయ్య, పలు సంఘాల నాయకులు బి కుమారస్వామి, రాజేందర్, రాందాసు, పోశం లు పాల్గొన్నారు.

# సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో సెప్టెంబర్ 15 నుండి జిల్లాలో జరగనున్న యుడిఐడి, సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ బుధవారం ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 15, 18, 22, 23 తేదీలలో లోకో మోటర్, 16న సికిల్ సెల్, 17, 24 తేదీలలో వినికిడి లోపం, 25న మానసిక ఆరోగ్యం, మేథో వైకల్యం, 26న తక్కువ దృష్టి, దృష్టిలోపం సంబంధిత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల దివ్యాంగులు శిబిరానికి హాజరు అవుటకు ముందు మీ – సేవా కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకుని, సంబంధిత పత్రాలతో ఆయా తేదీలలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సకాలంలో హాజరు కావాలని సూచించారు.

# మేడిపల్లి సంపత్ ను పరామర్శించిన టీబీజీకేఎస్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికేఎస్) ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ తండ్రి మేడిపల్లి పాపయ్య ఇటీవల మరణించగా, వారి స్వగ్రామమైన జమ్మికుంట మండలం రామన్నపల్లి గ్రామంలోని వారి స్వగృహంలో బుధవారం ఏరియాకు చెందిన టిబిజికేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా మేడిపల్లి పాపయ్య చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్ కేంద్ర కమిటీ నాయకులు సిహెచ్ వెంకటరమణ, దాసరి శ్రీనివాస్, బాబురావు, ఏరియా నాయకులు కోరబోయిన లక్ష్మణ్, తాళ్లపల్లి సారయ్య, సీపెల్లి రాజలింగు, శివనాయక్, పోలు సంపత్, సానవేని శ్రీనివాస్, కొలిపాక సదానందం, దుర్గం నరేష్, వేణుమాధవ్, సంపత్, రావులయ్య, ఏరియా లోని అన్ని గనుల నాయకులు పాల్గొన్నారు.

# నేర నిరూపణలో కీలకంగా సీసీ కెమెరాలు

## పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



నేర నిరూపణలో సీసీ కెమెరాలు చాలా కీలకంగా పనిచేస్తాయని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా స్థానిక ప్రజలు, కాలనీ సంక్షేమ సంఘం సహకారంతో ఏర్పాటుచేసిన 9 అత్యాధునిక సిసి కెమెరాలను బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ, పట్టణంలో నేరాల నియంత్రణే లక్ష్యంగా, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పట్టణ పోలీసులు, ప్రజల భాగస్వామ్యంతో తొమ్మిది సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాల్లో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని తెలిపారు. సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, ఇటీవల కాలంలో సీసీ కెమెరాల సహాయంతో కేసులు చేధించడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు లేని కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, వారికి పోలీస్ శాఖ సహకారం ఉంటుందని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరు సిసి కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావడంతో నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమన్నారు. ఈసందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన వారిని అభినందిస్తూ, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్‌తో సమావేశమైన జిల్లా కాంగ్రెస్ నేతలు

## నవీన్ యాదవ్ ను సన్మానించిన గుంట శ్రీశైలం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి, యువ నాయకుడు వి నవీన్ యాదవ్ ను జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నేత గుంట శ్రీశైలం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ యూసుఫ్ గూడా లో మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనను ఘనంగా శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకుడు గుంట శ్రీశైలం మాట్లాడుతూ, ఇటీవల జరిగినటువంటి 2000 పేద కుటుంబాలకు సామూహిక అన్న ప్రసన్న, పేద మహిళలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించి, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్, తెలుగు వర్సిటీ, వివిధ రికార్డులు బ్రేక్ చేసిన సందర్భంగా నవీన్ యాదవ్ శుభాకాంక్షలు తెలపడం జరిగిందన్నారు. రానున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, రాగిడి రాంరెడ్డి,కత్తి రమేష్ లు పాల్గొన్నారు.

# సొంతింటి కల అభిప్రాయ సేకరణను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




సింగరేణి కార్మికుల సొంతింటి కల అభిప్రాయ సేకరణకై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11, 12న నిర్వహించు అభిప్రాయ సేకరణ ఓటింగ్లో సంఘాలకు అతీతంగా సింగరేణి కార్మికులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట స్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు బుధవారం ప్రకటనలో కోరారు. ఎన్నికలలో అన్ని యూనియన్లు, ప్రభుత్వాలు సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చి, ఎన్నికల్లో గెలిచిన తర్వాత కార్మికులకు ఇప్పటివరకు అమలు చేయలేదని ఆరోపించారు. సిఐటియు ఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల నుండి సొంత ఇల్లు కావాలా, క్వార్టర్ కావాలా అనే అభిప్రాయాన్ని తెలుసుకోవడానికి సెప్టెంబర్ 11,12న సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, విభాగాలలో లలో బ్యాలెట్ నిర్వహించ తలపెట్టామని తెలిపారు. దానికి సంబంధించి ఇప్పటికే కార్మికులకు సమావేశాలు, కరపత్రాలు, సోషల్ మీడియా, వివిధ రూపాలలో ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వినూత్న కార్యక్రమానికి కార్మికుల నుండి అనూహ్యమైన స్పందన వస్తుందని, ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కార్మికులు స్వచ్ఛందంగా విధులకు ముందుగా వచ్చి, లేదా విధులు ముగిసిన తర్వాత తమ గని, డిపార్ట్ మెంట్ వద్ద ఏర్పాటు చేసిన డబ్బాలలో సిఐటియు కార్యకర్తలు, నాయకులు అందజేసిన పోలింగ్ స్లిప్పులో తమ అమూల్యమైన అభిప్రాయాన్ని తెలియజేసి, డబ్బాలో వేయగలరని కోరారు. ఈ కార్యక్రమం ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా సాగడానికి యాజమాన్యం సహకరించాలన్నారు. ఎవరి మాయ మాటలు నమ్మకుండా, ఎవరికి భయపడకుండా సిఐటియు ను నమ్మి, ఈ కార్యక్రమం విజయవంతం చేసి, సొంతింటి కలను సాకారం చేసుకోవాలని కోరారు.

# ఐఎన్టియుసి ఆర్కేపి సిహెచ్పి పిట్ కార్యదర్శి శనిగారపు రాములు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ఏరియాలోని ఆర్కేపీ సిహెచ్పి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) పిట్ కార్యదర్శిగా శనిగారపు రాములు నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం సిహెచ్పి నూతన కమిటీని నియమిస్తూ యూనియన్ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి బోర్డు చైర్మన్ బి జనక్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్కేపీ సిహెచ్పి యూనియన్ పిట్ కమిటీ కార్యదర్శిగా శనిగారపు రాములు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శిగా చిలుకల మధుబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కోల చంద్రమోహన్, జనరల్ షిఫ్ట్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కాంపెల్లి తిరుపతి, ఏ రిలే ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మంతెన గోపి, బి రిలే ఆర్గనైజేషన్ కార్యదర్శిగా తుంగ కిరణ్, సి రిలే ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రాంశెట్టి తిరుపతి లను నియమించారు .ఈ సందర్భంగా శనిగారపు రాములు మాట్లాడుతూ, తమపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన యూనియన్ అగ్రనేత బి జనక్ ప్రసాద్ కు, సహకరించిన యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీప్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య లకు యూనియన్ కేంద్ర కమిటీ, ఏరియా కమిటీ నాయకులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో యూనియన్ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, కార్మిక సమస్యలపై యూనియన్ ఆదేశాల మేరకు పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 11-09-2025


# ట్రంప్ కు దాసోహమంటున్న మోడీ

## బలమైన రైతాంగ ఉద్యమాలే సాగుకు రక్ష.

## ఎస్ కెఎం సదస్సులో వక్తలు

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఆంక్షలకు మోడీ తలొగ్గి దాసోహమంటున్నాడని సంయుక్త కిసాన్ మోర్చా నేతలు ఆరోపించారు. వ్యవసాయ రంగ ఉత్పత్తులు ముఖ్యంగా పత్తి దిగుమతి పై సుంకాన్ని రద్దు చేయడం భారతదేశ వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వారు ఆరోపించారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సదస్సు బుధవారం ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. రైతు సంఘాల నేతలు -దొండపాటి రమేష్, మాదినేని రమేష్, మలీదు నాగేశ్వరరావు, బజూరి రి వెంకట్రామిరెడ్డి అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ సదస్సులో ఎస్ కెఎం నేతలు -మాట్లాడుతూ అమెరికాలో వ్యవసాయ రంగానికి 36 శాతం సబ్సిడీ ఇస్తున్నారని తెలిపారు. అమెరికా నుంచి దిగుమతి అయ్యే పత్తిపై గతంలో 11 శాతం పన్ను విధించే వారని ఇప్పుడు మోడీ సర్కార్ ఆ పన్నును ఎత్తివేయడంతో దేశ వ్యాప్తంగా పత్తి సాగు చేస్తున్న రైతులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉండన్నారు. దేశ వ్యాప్తంగా పత్తి ధరలు క్షీణించి పత్తి సాగు చేయాలంటే జంకే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పెట్టుబడి ఆధారంగా పత్తికి రూ.10076 ప్రకటించాలని ఆందోళనలు చేస్తున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోకపోగా రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆరోపించారు. పత్తి మొదటి రకానికి రూ.8210, -రెండవ రకానికి రూ.7710 ఇవ్వాల్సి ఉండగా బహిరంగ మార్కెట్లో ఆరువేలకు మించి కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. భారతదేశ వ్యాప్తంగా గణనీయంగా పత్తిని సాగు చేస్తున్నారని తెలంగాణలోనే సుమారు 50 లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేస్తున్నారని ఎస్ కెఎం నేతలు తెలిపారు. రైతాంగం సాగు కలిసి రాక అప్పుల ఊబిలో కూరుకుపోయి సతమతమవుతున్నా పట్టించుకోని మోడీ సర్కార్ వ్యవసాయ రంగ సబ్సిడీలను




క్రమేపి తగ్గించిందని ఇదే -సమయంలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కార్పొరేట్ రుణాలను రద్దు చేసిన ప్రభుత్వం రైతుల గురించిమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. బలమైన రైతాంగ ఉద్యమాలు నిర్మించబడి ఆందోళనలు చేపడితేనే వ్యవసాయ రంగం పరిరక్షించబడుతుందని వారు -తెలిపారు. వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా 586 సంఘాలు వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారానికి ఎకృషి చేస్తున్నాయని ఆ క్రమంలోనే సదస్సు నిర్వహించ బడుతుందన్నారు. సదస్సులో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాగం హేమంతరావు, పర్స పద్మ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్రావు, అఖిల భారత రైతు కూలీ సంఘం కేంద్ర కన్వీనర్ కెచ్చల -రంగయ్య, ఏఐకెఎంఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి. కోటేశ్వరరావు, రైతు సంఘాల ప్రతినిధులుకొండపర్తి గోవిందరావు బొంతు రాంబాబు, కోలేటి నాగేశ్వరరావు, వై. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. సదస్సుకు ముందు బైపాస్ రోడ్డులో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు భారీ ప్రదర్శన నిర్వహించారు. పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని, రద్దు చేసిన దిగుమతి సుంకాన్ని -పునరుద్ధరించాలని, వ్యవసాయోత్పత్తులన్నింటికి మద్దతు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# పార్థివదేహానికి నివాళులర్పించిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

చింతకాని మండలం కొదమూరు గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ నాయకులు శ్రీలం రాధాకృష్ణ (39) గుండెపోటుతో నిన్న సాయంత్రం మృతి చెందినారు. వారి పార్థివదేహానికి పూలదండ వేసి నివాళులర్పించిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కూచిపూడి రవి, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు ,కొల్లి సీతయ్య, సిపిఐ మండల నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ నక్కనబోయిన సుజాత కృష్ణ, మాజీ ఎంపీటీసీ నారపోగు హేమ నాగార్జున ,శ్రీను, గ్రామ మాజీ ఉప సర్పంచులు అనుబోతు వీరబాబు పరబ్రహ్మాచారి ,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి నీరుడు గోవిందరావు ,గ్రామ నాయకులు చిట్టిమోతు కొండలు, సన్నగుంట్ల వెంకటేశ్వర్లు, శ్రీలం ఉపేందర్, భాను సంపత్ వారి కుటుంబ సభ్యులు రాములమ్మ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు .

# ఇందిరమ్మ గృహ నిర్మాణాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ కార్యక్రమంలో భాగంగా మొదటివిడత గా బెస్మెట్ లెవెల్ పూర్తయిన సందర్భంగా గా వారికి మొదటి బిల్లు వచ్చిన ఇండ్లను పరిశీలించిన గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్, కార్యకర్తలు కాశీమాల అశోక్,మోచర్ల హరీష్ బాబు, కాశీమాల సంజీవరావు, అమడాల కొండలు మరియు లబ్ధిదారులు మోచర్ల మాణిక్యమ్మ, కాశీమాల దేవమణి ఉప ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు .

# చాకలి ఐలమ్మ నీ స్పూర్తి... తెలంగాణ ఉద్యమాలకు దిక్సూచి....

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి రజక సంఘం అధ్యర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు.భూమి కోసం బుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన బహుజన బతుకమ్మ తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ అని రజక సంఘం నాయకులు కొనియాడారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ట్యాంక్ బండ్ పైన చాకలి ఐలమ్మ విగ్రహన్ని ఏర్పాటు



చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పదోన్నతితో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయునికి ఆత్మీయ వీడ్కోలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-**




మండలంలోని పొన్నారం జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి, పదోన్నతితో బదిలీపై వెళుతున్న పినుమల్ల శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి మండల విద్యాధికారి దత్తు మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై, శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఎంఈఓ దత్తు మూర్తి మాట్లాడుతూ, పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులను విద్యాబుద్ధులు నేర్పి క్రమశిక్షణ కలిగిన ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారని శ్రీనివాస్ సేవలను కొనియాడారు. పాఠశాల నుండి బదిలీపై వెళ్లడం బాధాకరమైనప్పటికీ పదోన్నతిపై జైపూర్ జిల్లా పరిషత్ పాఠశాల గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులుగా వెళ్లడం అభినందనీయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెచ్ఎం రాఫిల్ రెడ్డి, ఉపాధ్యాయులు నరేందర్, రాజన్న, శ్రీనివాస్, సరూప్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ సంకె శ్రీనివాస్, మనబడి చైర్మన్ సుమలత, మాసు సంతోష్ కుమార్, గడ్డం శ్రీనివాస్, బొలిశెట్టి జనార్ధన్, నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో సీటు కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి



## సెప్టెంబర్ 15 వరకు గడువు

## కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంకాం కోర్సులలో ప్రవేశానికి రిజిస్ట్రేషన్ సెప్టెంబర్ 15లోపు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఎంఏ పొలిటికల్ సైన్స్ , ఎంఏ ఇంగ్లీష్, ఎంకాం కోర్సులను సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో పీజీలో ప్రవేశానికి గాను టీజీ సిపి గెట్-2025 రాసి, ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు ఉత్తీర్ణులు కాని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 18, నుండి 20 వరకు బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో సీటు కోసం మొదటి ప్రాధాన్యతగా ఆప్షన్ పెట్టుకోవాలని వివరించారు. గత సంవత్సరం ప్రారంభమైన పిజి సెంటర్ విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. బెల్లంపల్లిలో స్థానికంగా లభిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9959269975 ను సంప్రదించాలని కోరారు.

# జీవనోపాధికి ఉద్యోగం ఒక్కటే మార్గం కాదు

## యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

## డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**

జీవనోపాధికి ఉద్యోగం ఒక్కటే మార్గం కాదని స్వయం ఉపాధి తోనూ రాణించవచ్చని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో సుంకరి లింగయ్య నూతనంగా ఏర్పాటు చేసుకున్న హెల్త్ ప్లస్ రక్తపరీక్ష కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడిపాటి సైదులు మాట్లాడుతూ... ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేస్తూనే యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని ఆదిశగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత యువతీయువకుల్లో సృజనాత్మకతకు కొదువలేదని తెలిపారు. స్వయం ఉపాధి రంగంలో ప్రభుత్వం అంద జేస్తున్న ప్రత్యేక పథకాలు, రాయితీ స్కీంలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీల సంఘం మండల అధ్యక్షుడు పప్పుల వెంకన్న, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఉపేందర్, సూరయ్య తదితరులున్నారు.



# పట్టణంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. పట్టణంలో నిర్వహించిన ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి రజక సంఘ జిల్లా అధ్యక్షుడు తంగేళ్లపల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు ముఖ్య అతిథులుగా హాజరై, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వీరనారి చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం నైజాం ప్రభుత్వం, భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి, భూమి దున్నేవారికి భూమిపై హక్కులను సాధించేలా పోరు చేసిందన్నారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని బడుగు బలహీన వర్గాల కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షుడు గంగరాజుల రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘపు హనుమంతు, ఉపాధ్యక్షులు మౌస్కె చందర్, మహిళా అధ్యక్షురాలు కళావతి, జిల్లా కార్యవర్గ సభ్యులు భాగ్య, రజక సంఘ నాయకులు పాల్గొన్నారు.

# అన్నపై గొడ్డలితో దాడి చేసిన నిందితుడికి జైలు శిక్ష..

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

కుటుంబ సభ్యునిపై గొడ్డలితో దాడి చేసి, గాయపరచిన కేసులో మేసినేని కార్తీక్ అను నిందితుడికి మంచిర్యాల సెషన్ కోర్టు ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. పట్టణానికి చెందిన మేసినేని కార్తీక్ చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి, మద్యానికి, దురలవాట్లకు బానిసైన కార్తీక్ తన చిన్నమ్మ మేసినేని భీమక్క ను డబ్బులు అడిగాడు, ఆమె ఇవ్వనందుకు కోపంతో బండరాయితో ఆమె తలపై దాడి చేయగా, భీమక్క కుమారుడు మేసినేని సంజీవ్ ఈ విషయంపై కార్తీక్ ను మందలించాడు. ఆ కోపాన్ని మనసులో పెట్టుకున్న కార్తీక్, మూడు నెలల తర్వాత సంజీవ్ ఇంట్లో ఉన్నప్పుడు గొడ్డలితో తలపై దాడి చేశాడు. ఈ దాడిలో సంజీవ్ కు తీవ్ర గాయాలు, రక్తస్రావం అయ్యాయి. ఈ ఘటనపై సంజీవ్ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ శివకుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. తర్వాత కేసును పట్టణ ఎస్ఐ భూమేష్ కి బదిలీ చేయగా, ఆయన విచారణ జరిపి, నిందితుడిని జైలుకు పంపించారు. కేసు ట్రైల్ సమయంలో కోర్టు కానిస్టేబుల్ ఈదునూరి సురేందర్ ముఖ్య సాక్ష్యులను కోర్టు ముందు ప్రవేశపెట్టి, నిందితుడికి శిక్ష పడేలా చేశారు. నిందితులను, సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టడంలో ముఖ్యపాత్ర పోషించిన సురేందర్, ప్రాసిక్యూషన్ విచారణలో నంది రవీందర్ ముఖ్యపాత్ర పోషించగా, సెషన్స్ జడ్జి నిర్మల నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష విధించారు. ఈ కేసును విజయవంతంగా పరిష్కరించినందుకు కృషి చేసిన మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, ఇతర పోలీసు అధికారులను డిసిపి ఏ భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ లు అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, నేరం చేసిన వారు ఎవరైనా సరే కోర్టు నుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు.

# సింగరేణి ఏరియా ఆసుపత్రి నూతన డివైసీఎంఓతో సమావేశమైన ఏఐటీయూసీ నేతలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లాలోని రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి నూతన డివైసిఎంఓ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మధు కుమార్ ను బుధవారం రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య నేతృత్వంలో ఏఐటీయూసీ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి, అనంతరం ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మధు కుమార్ ను శాలువతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ, ఏరియా ఆసుపత్రిలో అన్ని జబ్బులకు సంబంధించిన వైద్యులను నియమించి, కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. స్పందించిన డివై సీఎమ్ఓ డాక్టర్ మధు కుమార్ మాట్లాడుతూ, వైద్యుల కొరతను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్తామని, కార్మికులకు మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, ఆర్కేపీ ఉపాధ్యక్షుడు ఇప్పకాయల లింగయ్య, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, ఏరియా నాయకులు పెద్దపల్లి బానయ్య, సివి రమణ, పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, పారిపెల్లి సంజీవ్, కే ఓదెలు లు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతిపత్రం

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



ఖమ్మం టు పొద్దుటూరు , తూటుకుంట్ల బస్సును పున ప్రారంభించాలని ఖమ్మం ఆర్టీసీ డిపో మేనేజర్ కు చింతకాని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వటం జరిగింది. కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్ ,డివైఎఫ్ఐఖమ్మం జిల్లా మాజీ సహాయ కార్యదర్శి గడ్డం విజయ్,చింతకాని సిపిఎం మండల నాయకులు మద్దినేని బసవయ్య, పులి యజ్ఞనారాయణ,జమ్ముల దామోదర్ రెడ్డి, కొప్పుల వీరయ్య, తాలూరి వెంకటేశ్వర్లు, బోనకల్ మండలం మాజీ ఎంపీపీ తుళ్లూరి రమేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పొనుకుల సుధాకర్, వరుణ్

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**అన్ని జిల్లా కేంద్రాల్లో నియోజకవర్గ కేంద్రాల్లో ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలి**

**తుంగతుర్తి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం**

**తహసీల్దారుకు వినతి పత్రం అందించినుపలు జర్నలిస్టు సంఘాల నాయకులు**

**జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తాం**

**టీఎస్ జెఏ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి**



టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో పలు జర్నలిస్టు సంఘాల నాయకులు కమిటీల సభ్యులు తుంగతుర్తి మండల కేంద్రంలో బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులం దరికీ ఇందిరమ్మ ఇంటి స్థలాలు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని జిల్లా కేంద్రాల్లో,నియోజకవర్గ కేంద్రాల్లో ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలని కోరారు. ప్రెస్ క్లబ్ సొంత భవనాలు లేక జర్నలిస్టు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎటువంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి వేళల్లో లక్షల్లో వేతనాలు తీసుకుంటున్న ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు తిరిగి ప్రత్యేక సౌకర్యాలు పొందుకుంటున్నారని గుర్తు చేశారు. అలాంటిది ఎన్నో సంవత్సరాలుగా ఇదే వృత్తిలో కొనసాగుతూ ఉచిత సేవ చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించకపోవడం సరేంది కాదన్నారు. ప్రభుత్వాలు కొన్ని మీడియా సంస్థల యాజమాన్యాలను గుప్పెట్లో పెట్టుకొని ఆయా సంస్థలకు ప్రభుత్వ ప్రకటనలు ఇచ్చి తమ బాధ్యత తీరింది అనుకోవడం ప్రభుత్వ బాధ్యతారహిత విధానంతో ఉండడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల జీవితాలతో ఆడుకోవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా ఎటువంటి ఖర్చు లేకుండా ఆసుపత్రి సేవలు అందుకునే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ గుర్తింపు కార్డులు జారీ చేసేవి విషయంలో జాప్యం చేయకుండా వెంటనే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించే అంతవరకు అన్ని యూనియన్ల కమిటీ సభ్యులతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఓరుగంటి శ్రీనివాస్ విజయక్రాంతి, కొరివి సతీష్ యాదవ్ టి ఆర్ 9 న్యూస్, దుస్స చంద్రశేఖర్ నిజం చెబుతాం, షేక్ దస్తగిరి టుడే న్యూస్, ఇరుగు సైదులు విజన్ ఆంధ్ర, పల్లా సత్యనారాయణ సూర్య దినపత్రిక, సుభాష్ మన దీపం, కొమ్మ గాని సైదులు గౌడ్ స్టూడియో 18, యాతాకుల మధుసూదన్ సిరివెన్నెల, పోతరాజు వెంకన్న టైమ్స్ ఆఫ్ వార్త, రామకృష్ణ ప్రజా ప్రతిభ రాము ప్రజాదర్బార్, కొండా రవి యంగ్ ఇండియా, యాకన్న గ్రేట్ తెలంగాణ, ఎస్కే జానీ ఎం ఎన్ జే టీవీ 888, చింతకుంట్ల సైదులు ఆర్గాన్ న్యూస్, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుపల్లిలో అనధికారికంగా నడుస్తున్న క్లినిక్ సీజ్



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండలంలోని వెలుగుపల్లి గ్రామంలో అనుమతులు లేకుండా నడుస్తున్న శ్రీ సంజీవని మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్‌పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక బృందం బుధవారం ఆకస్మిక తనిఖీలు జరిపింది. తనిఖీల్లో, అక్కడి నిర్వాహకుడు సర్గం సంపత్ కుమార్ ఎటువంటి రిజిస్ట్రేషన్ లేకుండా, అర్హతలకు మించి ఇంజక్షన్లు, గ్లూకోజ్‌లు రోగులకు అందిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అనధికారికంగా చికిత్స అందిస్తున్నాడనే ఫిర్యాదుల నేపథ్యంలో క్లినిక్‌కు సంబంధించిన రిజిస్టర్లు, రిఫరల్ స్లిప్స్‌ను స్వాధీనం చేసుకొని, క్లినిక్‌ను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి డా. జయ మనోరి, జిల్లా ఉపవైద్యాధికారి ,డా. జి. చంద్రశేఖర్, జిల్లా ఎంహెచ్ఎన్ ప్రోగ్రామ్ అధికారి డా. నాజియా తబాస్సుం, జిల్లా ఎన్సీడీ ప్రోగ్రామ్ అధికారి డా. ఆశ్రిత పాల్గొన్నారు. ఎవరైనా అనుమతులు లేకుండా వైద్య సేవలు అందిస్తే, వారి మీద కఠిన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ హెచ్చరించడం జరిగింది.

# చికిత్స పొందుతూ చేనేత కార్మికుడు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని పుట్టపాక గ్రామానికి చెందిన పనగంటి క్రాంతి (28) అనే నేత ఆత్మహత్య చేసుకున్న క్రాంతి అనే నేత కార్మికుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా మరియు ఇల్లు కొనుక్కోవడం మరియు కుటుంబాన్ని పోషించడం వల్ల వచ్చిన దాదాపు ₹14 లక్షల అప్పులను తిరిగి చెల్లించలేకపోవడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. గత రెండు సంవత్సరాలుగా నేత నుండి అతని ఆదాయం గణనీయంగా తగ్గింది, దీని ఫలితంగా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయి. గ్యాస్ సిలిండర్ తీసుకొస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి పురుగుమందు తాగాడు, వివిధ ఆసుపత్రులకు తరలించినప్పటికీ, హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అతను మరణించాడు. క్రాంతి భార్య మరియు కొడుకుతో కలిసి జీవించి ఉన్నారు మరియు అతని కుటుంబం ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు.

# బాన్సువాడ పిట్లం రహదారికి మరమ్మతులు చేపట్టాలని బారాస ఆందోళన..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం ముందు బాన్సువాడ పిట్లం రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ నేతలు గంటపాటు ధర్నా నిర్వహించారు. అనంతరం గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులు జరిపించాలంటూ ఆర్ అండ్ బి అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా నుండి జుక్కల్ వరకు రోడ్లన్నీ గతుకులమయమై అధ్వానంగా మారిపోయినప్పటికీ మరమ్మత్తులు జరిపి వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చూసే సోయి లేకుండా పోయిందని చెప్పారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బాన్సువాడ నిజాంసాగర్, బాన్సువాడ పిట్లం, బాన్సువాడ బిచ్కుంద రోడ్లన్నీ గుంతల మయమై ప్రమాదాలకు నిలయంగా మారాయని ఆయన పేర్కొన్నారు .రాత్రి వేళల్లో కొట్టుకుపోయి గుంతల మయమైన రహదారులపై ప్రయాణించాలంటేనే వాహనదారులు భయపడే పరిస్థితి నెలకొన్నప్పటికీ వాటి బాగుకోసం నిధులు మంజూరు చేసే ధ్యాస పాలకులకు లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. బాన్సువాడ నుండి హైదరాబాదుకు వెళ్లాలంటే రోడ్లన్నీ ప్రమాదకరంగా మారడంతో ప్రయాణికులకు ఆర్టీసీ బస్సు ప్రయాణం సుదూరమవుతుందన్న విషయం ప్రభుత్వానికి పట్టనట్లుగా ఉందని ఆవేదన చెందారు. చెడిపోయిన రోడ్లనుహొ బాగు చేయండి మహా ప్రభో.. అంటూ పాలకులకు, అధికారులకు వినతులు చేసుకున్న పట్టించుకున్న పాపాన పోవడం లేదని చెప్పారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్త రహదారులతోపాటు, పాడైన రోడ్లను కూడా వేణు వెంటనే మరమ్మత్తులు చేసేందుకు పాలకులు వ్యవహరించి తగినన్ని నిధులను మంజూరు చేసిప్రజలకు ఇబ్బందికలగకుండా చూసేపరిస్థితి ఉండేది అన్నారు. ప్రస్తుత పాలకులు ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి తమ స్వప్రయోజనాల కోసమే పాకులాడడం విడ్డూరంగా ఉందన్నారు. కొత్త రోడ్ల"ప్రస్తుత పాలకులు ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి తమ స్వప్రయోజనాల కోసమే పాకులాడడం విడ్డూరంగా ఉందన్నారు. కొత్త రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోయినా, కనీసం ఉన్న రోడ్ల నైనా బాగు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫ్లడ్ ఫండ్ కింద కావలసిన నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చినా ముఖ్యమంత్రి ఆ విషయాన్ని పూర్తిగా మర్చిపోయారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు రోడ్ల మరమ్మత్తుల కోసం పనులను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోచి గణేష్ ఇషాక్ సాయిబాబా రమేష్ యాదవ్ నాగనాథ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు."

# చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన ధీర వనిత...**



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

తెలంగాణ సాయుధ పోరాటంతో తనదైన శైలిలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ కాలంలోనే హక్కుల సాధన కోసం న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామిక వాది ఐలమ్మ అని గుర్తుచేశారు. నాడు ఐలమ్మ ప్రదర్శించిన స్ఫూర్తి, తెలంగాణ సాధనలోనూ, అనంతర ప్రగతి ప్రస్థానంలోనూ ఇమిడి ఉందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, లింగం, సత్తయ్య, సాయి, తదితరులు పాల్గొన్నారు...

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు..

**మతం రంగు పూస్తున్న మతోన్మాదలకు ప్రజలే తగిన బుద్ధి చెప్పుతారు...**

**సీపీఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం**




టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో దిల్కుష్ నగర్ లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవల సందర్భంగా చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఈ సత్యం హాజరై మాట్లాడుతూ సాయుధ పోరాట చరిత్రను మతోన్మాద పార్టీ మతకోణంలో చూస్తూ మతం రంగు పూస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని ప్రజలు తగిన బుద్ధి మతోన్మాదులకు చెప్పాలని అన్నారు. ఈ సాయిధ పోరాటంలో పాత్రలేని మతోన్మాదులు,మతకోణంలో చూస్తూ వక్రీకరించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. సాయుధ పోరాటం 1946లో ప్రారంభమై స్వాతంత్రం అనంతరం 1951 వరకు సాయుధ పోరాటం జరిగిందని. ఈ చరిత్ర వాస్తవమని ఇలాంటి చరిత్రను వక్రీకరిస్తే తగిన బుద్ధి తప్పకుండా చెప్తామని అన్నారు. మతరంగు పూలుస్తూ రాజకీయ పబ్బం కోసం ఇలా వివరించడం అనేది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. జానప నేని ప్రతాప్ రెడ్డి, ఇసునూరి రామచంద్ర రెడ్డి అరాచకాల కు వ్యతిరేకం గా వెట్టి చాకరికి వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి కాలవాలని 10లక్షల ఎకరాలను భూస్వాముల నుండి స్వాధీనం చేసుకోని పేద ప్రజలకు పంపిణీ చేసిన ఎర్ర జెండానే అని అన్నారు. ఐదు సంవత్సరాల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఐదు సంవత్సరాలు జరిగితే నైజాం ప్రభుత్వం చేతిలో మరణించింది 1500 మంది అయితే సర్దార్ వల్లభాయ్ పటేల్ మిలిటరీ చేతిలో 2500 మంది కమ్యూనిస్టు నాయకులు పేద ప్రజలని కాల్చి చంపేశారని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సైన్యం నైజాం సర్కార్ ని ఓడిస్తే ఆ నైజాం రాజుకి రాజు ప్రముఖ్ (ప్రస్తుతం ఉన్నా గవర్నర్ లాగ) బిరుదు ఎందుకు ఇచ్చింది. అంటే విలీనం అయినట్లే గా చరిత్ర తెలవకుండా,చరిత్ర గురించి మాట్లాడడం మతోన్మాద బిజెపికి ప్రజలు తరిమి, తరిమి కొట్టె రోజు లు వచ్చాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ సభ్యురాలు ఏ విజయ, మాధవి లత,నవీన గీత, సువర్ణ, పద్మ,జెరినా, రెహానా, మబ్జాన్,సునీత, నూర్జహాన్,చాన్ బేగం, రమాదేవి, చిన్నమ్మ, ధనుజ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు...

# తెలంగాణ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు..

**నివాళులు అర్పించిన బండి రమేష్, బి బ్లాక్ అధ్యక్షులు తూమువేణు..**

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



జనాభా ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని టి పి సి సి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు .తెలంగాణ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మూసాపేట్ లోని ఆమె విగ్రహానికి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నవాబుల నిరంకుశ పాలన మీద ఝాన్సీ లక్ష్మీబాయిలా కత్తి ఎత్తిన మొదటి మహిళ ఐలమ్మ అన్నారు .బీసీలకు రైతులకు ఆమె అండగా నిలబడ్డారన్నారు. ఐలమ్మ వర్ధంతిని స్వయంగా ప్రభుత్వమే నిర్వహించడం అభినందించదగ్గ విషయమని ఆమె పేరు మీద యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ఆమెకు మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ ఏం సి చైర్మన్ పుష్ప రెడ్డి, ధోబి ఘాట్ ప్రెసిడెంట్ యాదగిరి, మూసపేట్ డివిజన్ ప్రెసిడెంట్ సతీష్ గౌడ్, చున్నుపాశ, నయీమ్, ప్రకాష్ ముదిరాజ్, నరసింహ యాదవ్ , సచిన్, రఘుపతి, కొండల్ తదితరులు పాల్గొన్నారు..

# గొందళి సమాజ్ సంఘం సమగ్ర నివేదికను బీసీ కమిషన్ చైర్మెన్‌కు అందజేసిన ఏక్నాథ్ దున్గే

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

గొందళి సమాజ్ సమగ్ర నివేదికను బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు అందజేసిన గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్నాథ్ దున్గే, బుధవారం ఖైరతాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయంలో వారి సంఘం సభ్యుల పూర్తి వివరాల నివేదిక పత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఏక్నాథ్ దున్గే మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తాము తమ కుల సంఘం ను బిసి జాబితాలో చేర్చాలని అనేక విజ్ఞప్తులు గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి సైతం అందజేసి వారి సంఘం సభ్యుల పూర్తి నివేదిక పత్రాలను బీసీ కమిషన్ కార్యాలయానికి అందజేయడం జరిగింది. సానుకూలంగా స్పందించిన బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ తమ సమస్యను సానుకూలంగా స్పందించి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొందళి సమాజ సంఘం సభ్యులు యు. సందీప్,పి. సంజయ్, జి.దత్తురావు, జి.అనిల్ డి.అశోక్,జి.దయానంద్, జి.సంజయ్, జి.అనిల్ కర్వన్, జి. మారుతి రావు, జి.విఠల్ రావు. తదితరులు పాల్గొన్నారు...



# సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**ముఖ్య అతిథిగా ప్రముఖ సినీతార మృణాల్ ఠాకూర్**




టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ చౌరస్తా లో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్ షాపింగ్ మాల్ ను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ప్రముఖ సినీతార మృణాల్ ఠాకూర్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ అధినేత వెంకటరమణ నాయకులు మాధవరం జగదీశ్వర్ రావు, మాధవరం రామారావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గంగాధర్, హరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు...

TIMES OF VARTHA (11-09-2025)_times of varha main (13-2).qxd 9/11/2025 10:05 AM Page 8

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# మినీ ట్యాంక్ బండ్ లేక్ వ్యూ పాయింట్‌ను ప్రారంభించిన మంత్రి జూపల్లి

**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**



నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లేక్ వ్యూ పాయింట్ ను బుధవారం సాయంత్రం రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ (జిల్లా ఇన్ చార్జి మంత్రి) జూపల్లి కృష్ణారావు, స్థానిక శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నిర్మల్ పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు వినోదం, విశ్రాంతి కలిగించేలా లేక్ వ్యూ పాయింట్ ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. పర్యాటక అభివృద్ధి, పచ్చదనం పెంపు, పట్టణ సుందరీకరణ దిశగా ఇటువంటి ప్రాజెక్టులు కీలకమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# పలువురు ఆత్మీయులకుటుంబ సభ్యులను పరామర్శించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గంలో పలువురు ఆత్మీయుల కుటుంబ సభ్యులను బుధవారం నాడు పరామర్శించిన తెలంగాణరాష్ట్రప్రభుత్వవ్యవసాయసలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు, పోచారం సురేందర్ రెడ్డి. కోటగిరి మండలం ఎత్తొండ క్యాంప్ వాస్తవ్యులు రాధ-మోహన్ కుమారుడు కృష్ణ గతకొన్నిరోజుల క్రితం అమెరికాలో తనమిత్రులతో కలిసి బోటులో ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తుజారిపడిమరణించారుఈరోజువారిఇంటికివెళ్లికుటుంబసభ్యులనుపరామర్శించారు . మోస్రామండలమాజీఎంపీటీసీ పద్మా భర్త గజ్జెల మనోహర్ గత వారం రోజుల క్రితం మరణించగా ఈరోజు వారి ఇంటికి వెళ్లికుటుంబ సభ్యులను పరామర్శించారు. కోటగిరి, మోస్రామండలాలనాయకులుప్రజాప్రతినిధులు పోచారం వెంట ఉన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ప్రచారం



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్ లిస్ట్ చెక్ చేస్తున్న షేక్ పెట్ ఇంచార్జ్ మాజీశాసనసభ్యులు,బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏను గు రవీందర్ రెడ్డి. ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని ఓటర్ మహాశయులనువేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ నివాళులు అర్పించిన మాజీ కార్పొరేటర్ రంగారావు..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భముగా ఈనాడు కాలనీ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో చాకలి ఐలమ్మ చిత్ర పటమునకు పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు. తెలంగాణ రైతాంగ, కార్మిక ఉద్యమాల్లో ఆమె పోషించిన త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని వారు పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ వంటి పోరాట యోధురాలి వల్లే మన రాష్ట్రం ప్రత్యేక గుర్తింపు సాధించగలిగిందని, పేదల కోసం, అణగారిన వర్గాల కోసం ఆమె చేసిన త్యాగాలను ఎప్పటికీ మరవలేమని అన్నారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# అంగన్వాడీ టీచర్ల ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలి

## సీఐటీయూ మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్

**టైమ్స్ అఫ్ వార్త ఇబ్రహీంపట్నం ప్రతినిధి**



మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలో జరిగిన అంగన్వాడి టీచర్స్ ప్రాజెక్టు మహాసభ సిఐటియు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ అధ్యక్షతన కందుకూరు మండల పరిధిలో ఏర్పాటు చేసిన మహాసభలో ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ కవిత మాట్లాడుతూ, అంగన్వాడి టీచర్లు చాలీచాలని జీతాలతోటి అంగన్వాడి సెంటర్లు నడుపుతున్నారని,అదనంగా పని భారం మోపుతున్నారని అన్నారు. పీఎం విద్యను ప్రభుత్వం తీసుకొచ్చి అంగన్వాడి సెంటర్లను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు.పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల అప్పజెప్పాలి విద్యా బోధన బాధ్యత అంగన్వాడి ఉద్యోగులకు ఇవ్వాలి. ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలి. ఆన్లైన్ యాప్ ఉండాలి. సెల్ ఫోన్లు ఇచ్చి పని చేయమని అంటున్నారని,ఆ సెల్ ఫోన్లు సహకరించాలంటే 5 జి తో కూడిన నెట్వర్క్ మొబైల్ ఫోన్ ఇవ్వాలి అన్నారు. అలాగని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన కనీస వేతనం అంగన్వాడీ టీచర్లకు 18 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని అన్నారు ఐ సి డి ఎస్ మంత్రి హామీ ప్రకారం సమ్మెలో ఉన్న 24 రోజుల ఆ వేతనాలు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. బెనిఫిట్స్ జీవో నెంబర్ 8ని సవరించాలి పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలన్నారు. మూడు నెలల పిఆర్సి మెనూ టీచర్కు 11 నెలల ఏరియర్స్ రిటైర్మెంట్ అయిన వాళ్లకు పది నెలల సీబీఈ బకాయిలు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో అంగన్వాడీ టీచర్లతో పాటు ఆయముల పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఇప్పటికీ ఒంటె గ్యాసు బిల్లులు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే నిధులు విడుదల చేసి అంగన్వాడీ టీచర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం ప్రాజెక్ట్ కమిటీ వేసుకున్నారు. ప్రాజెక్టు అధ్యక్షులుగా లక్ష్మీ ప్రధాన కార్యదర్శిగా సుమతి కోశాధికారిగా తేజ ఉపాధ్యక్షురాలుగా యశోద మంజుల, రాధిక అంగన్వాడీ టీచర్లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటి మండల నాయకులు శేఖర్ అంగన్వాడి టీచర్లు యాదమ్మ పుష్పలత సరస్వతి శోభ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనుల పై జెడ్‌సి ని కలసిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

కూకట్ పల్లి నియోజకవర్గం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ ని పలు అభివృద్ధి పనుల పై టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వివిధ అభివృద్ధి పనులపై చర్చించడం జరిగింది. అదేవిధంగా రాబోయే బతుకమ్మ పండుగ, దసరా పండుగకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని సూచించడం జరిగింది. వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనానికి సకల సౌకర్యాలతో, శాంతియుతంగా జరిగినందుకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది...

# బిఆర్ఎస్ అధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి బుధవారం నాడుపూలమాలవేసినివాళులు అర్పించిన బిఆర్ఎస్పార్టీనాయకులు రైతు బంధు సమన్వయ సమితి మాజి అధ్యక్షులు డాక్టర్ అంజిరెడ్డి ఆయనమాట్లాడుతుతెలంగాణ మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఏంతోమంది మహిళాలకు ఆమె పోరాడిన విదానం ఎంత మందికి మహిళాలకుపోరాటస్ఫూర్తినిచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో నార్ల రత్నకుమార్. ఎర్రవట్టి సాయిబాబా. రమేష్ యాదవ్ మొచి గణేష్. సాకాలి మహేష్ సాకాలి సాయిలు. గాండ్ల కృష్ణ శివసూరి. మహేష్. సంజయ్. గోపి. శంకర్, ఇషాక్, నాగనాథ్, కొండనిరాము, తదితరులు,పాల్గొన్నారు.

# తుంబర్ల శివలింగాన్ని పరామర్శించిన దేవేందర్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



నిజామాబాద్ లోనీ హెూప్ ప్రవేట్ హాస్పిటల్ లో గతవారంరోజుల నుంచి అనారోగ్యంతో గుండె సంబంధితవ్యాధితో చికిత్స పొందుతున్న బోర్లం గ్రామానికి చెందిన తుంబర్ల శివలింగాన్ని హెూప్ హాస్పిటల్లో పరామర్శించి డిశ్చార్జ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్నాయకులు పెద్దపట్లోళ్లదేవేందర్రెడ్డి, కాంగ్రెస్బోర్ల యువనాయకులు గుజ్జరంజిత్ కుమార్, యువ నాయకులు కాదిరెడ్డి చిన్ను, తదితరులు, పాల్గొనడం జరిగింది.

# ఇబ్రహీంపేటలో చాకలి ఐలమ్మ వర్ధంతి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ గ్రామీణ మండలంలోని ఇబ్రహీంపేటలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, సభ్యులు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు తొలి భూమి పోరాటానికి నాంది పలికిన వీరవనితగా, తెలంగాణ ఉద్యమకారిణిగా చరిత్రలో నిలిచిపోయిన ఐలమ్మ దైర్యసాహసాలు నేటికీ ఆదర్శమని పేర్కొన్నారు. దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాడి పేదల హక్కుల కోసం కంకణం కట్టుకున్న యోధురాలు అని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజ్‌కుమార్, సంఘ అధ్యక్షులు చాకలి చిన్నశ్రీనివాస్, మహారాజ్ సాయిలు, చాకలి మెంబర్ సాయిలు, పెద్ద శ్రీనివాస్, చాకలి సాయిలు, చాకలి రాజు, మల్లుగారి సాయిలు, సాలకుల సాయిలు, చాకలి చెందు, బోయినీ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, బాలాజీ నగర్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలుమాలు వేసి నివాళులర్పించారు...

# చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



తెలంగాణ సాయుద పోరాట యోదురాలు, స్వర్గీయ చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ రోడ్డులో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసులబాలరాజు. ఈకార్యక్రమం లో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ప్రజాప్రతి నిధులు, నాయకులు, రజక సంఘాల ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# బాన్సువాడ బిజెపి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నాడు బాన్సువాడ పట్టణం లో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మకు పువ్వుల మాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి మాట్లాడుతూ. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళలోకానికి స్ఫూర్తి నిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ దేశంలో ఉన్న మహిళలందరూ చాకలి ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకోవాలని కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ కిసాన్ మర్చజిల్లాప్రధానకార్యదర్శి మోహన్ రెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్చిదురసాయిలు,దాకయ్య బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్, గుడుగుట్ల అనిల్, రామకృష్ణ. బిజెపి నాయకులు కొండని గంగారం, శంకర్, సాయి రెడ్డి, భూమేష్ నాగరాజు, తదితరులు, పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999